# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 30 | శుక్రవారం 31-01-2025 | పేజీలు : 12 | వెల-6









## ఫేక్ ఐడీ కార్డుతో హడావుడి చేసిన భాస్కర్ రావు, రవి


### అధికారులతో పనులు చేయిస్తామంటూ దందాలు

### రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న భద్రతా సిబ్బంది

వివరాలు 2లో

తెలంగాణ బ్యూరో పల్లె వెలుగు

# తెలంగాణ సెక్రటేరియట్ లో నకిలీ ఉద్యోగులు



# మహాత్మాగాంధీకి నివాళి అర్పించిన చంద్రబాబు




### నేడు మహాత్మాగాంధీ 77వ వర్ధంతి
### అహింసను పరమ ధర్మంగా చెప్పిన మహాత్ముడు అన్న చంద్రబాబు
### ఆయన బోధనలు నేటికీ అనుసరణీయమని వ్యాఖ్య

నేడు మహాత్మాగాంధీ 77వ వర్ధంతి. ఈ సందరరేగా మహాత్మాగాంధీకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఎక్స్ వేదికగా చంద్రబాబు స్పందిస్తూ... అహింసను పరమ ధర్మంగా చెప్పిన మహాత్ముడు ప్రాతఃస్మరణీయుడని అన్నారు.

వివరాలు 2లో

# మహాకుంభమేళాలో అగ్నిప్రమాదం

### ప్రయాగ్‌రాజ్ సెక్టార్ 22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద మంటలు
### కాలిపోయిన 15 గుడారాలు
### ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదన్న అధికారులు



ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మరోసారి అపశ ృతి చోటుచేసుకుంది. ప్రయాగ్‌రాజ్ సెక్టార్ 22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 15 గుడారాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. దాదాపు పదిరోజుల క్రితం రెండు గ్యాస్ సిలిండర్లు పేలి భారీగా మంటలు చెలరేగిన ఘటనలో 18 టెంట్లు కాలిపోయాయి. అంతేకాకుండా, నిన్న జరిగిన తొక్కిసలాటలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

## విశాఖ భూ స్కామ్ పై 2లో

# విచారణ ఏమైంది ?



అమరావతి చీఫ్ బ్యూరో పల్లె వెలుగు

- అక్రమాలకు సమాధి కట్టేశారా!?
- అసలు అక్రమాలే లేవంటూ తొలి నివేదిక
- మళ్లీ విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- ఈసారి 64 ఎకరాలతో యంత్రాంగం మమ
- వైసీపీ హయాంలో విచ్చలవిడిగా దోపిడీ
- విశాఖ, చుట్టుపక్కల భూముల స్వాధీనం
- నాడు చెలరేగిన ఉత్తరాంధ్ర పెద్దాయన
- పనిలోపనిగా కొందరు అధికారుల దందా
- వారిని కాపాడేందుకు నేడు కొందరి యత్నం
- విచారణ కమిటీలో 'సొంత మనుషులు'
- అక్రమాలే లేవంటూ క్లీన్‌చిట్
- అవి ఆషామాషీ కుంభకోణాలు కాదు!

## 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం...

### తొలి విడతలో 161 రకాల సేవలు లభ్యం
### ప్రతి సమాచారం వాట్సాప్ లోనే లభ్యం
### వాట్సాప్ ద్వారానే సర్టిఫికెట్లు పొందే అవకాశం

వివరాలు 2లో




# హెలికాప్టర్, విమానం ఢీ
# 18 మంది మృతి

పొటోమాక్ నదిలో కూలిపోయిన వైనం

- వైట్ హౌస్‌కు 5 కి. మీ దూరంలో ఘటన
- ఫ్లైట్ లో 64 మంది..
- హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు
- మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం



పల్లె వెలుగు



# విశాఖ భూస్కామ్‌పై విచారణ ఏమైంది?

'ఉత్తరాంధ్ర వైసీపీ' పెద్దాయన... ఆయనకు 'జీ హుజూర్' అన్నట్లుగా పని చేసిన కొందరు అధికారులు కలిసి విశాఖ చుట్టూ పెద్ద ఎత్తున భూములు భోంచేశారు. రీసర్వే పేరిట భూముల రికార్డులను తారుమారు చేశారు. ప్రభుత్వ భూములను ప్రైవేటు ఖాతాలో చూపించారు. ఈనాం భూముల రికార్డులను తారుమారు చేశారు. మరోవైపు పేదలకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములకు 20 ఏళ్ల గడువు తీరిన తర్వాత శాశ్వత హక్కులు కల్పిస్తామని జగన్ సర్కారు 2023 ఆగస్టులో చట్ట సవరణ చేసింది. దీనికి అనుగుణంగా జీవో 596 జారీ చేసింది. ఆ భూముల క్రయ, విక్రయాలకు అనుమతి ఇవ్వాలన్నది ప్రభుత్వం అసలు ఉద్దేశం. అసైన్డ్ చట్టసవరణ గురించి వైసీపీ నేతలకు ముందే తెలుసు. విలువైన అసైన్డ్, ఈనాం, ప్రభుత్వ భూములను చేజిక్కించుకునేందుకు కొందరు అస్మదీయ అధికారులను ఏరికోరి విశాఖలో నియమించారు. ఉత్తరాంధ్ర వైసీపీలో పెద్దాయనగా చలామణి అయిన నేత, నాటి సీఎం జగన్‌కు దగ్గరి బంధువు, వైసీపీలో కీలక ప్రజాప్రతినిధి, ఆనాటి ప్రభుత్వంలో అత్యంత ప్రధాన అధికారి పోస్టును నిర్వహించిన సీనియర్ ఐఏఎస్, జగన్ వద్ద పని చేసిన మరో కీలక అధికారి కలిసి విశాఖ, భీమిలీ, వాటి పక్కనే ఉన్న భోగాపురంలో భారీగా అసైన్డ్, ఇనాం భూములు కొన్నారు. విశాఖ, భీమిలి, యండాడ, పరవాడ తదితర ప్రాంతాలను వైసీపీ పెద్దాయన చెరపట్టారు. కంటికి కనిపించిన భూములు చేజిక్కించుకున్నారు. నాటి ప్రభుత్వంలో ప్రధాన అధికారిగా పనిచేసిన ఓ సీనియర్ ఐఏఎస్, ఆయన వారసుడు ఈ భూపందేరం నిర్వహించారు. రాత్రిళ్లు అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ చేయించడం, తెల్లారేసరికి ఆ భూములను చేజిక్కించుకోవడమే పనిగా ఆ అధికారి వారసుడు, మేనల్లుడు భూయజ్ఞం నిర్వహించారు. జగన్ దగ్గరి బంధువు, కీలక ప్రజాప్రతినిధి వారసుడు విశాఖలోని విలువైన ఇనాం, అసైన్డ్ భూములను చేజిక్కించుకున్నారు. బలవంతపు సెటిల్‌మెంట్లు కూడా చేశారు. వైసీపీ నేతల భూ దోపిడీపై నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ, జనసేన పెద్ద పోరాటమే చేశాయి. విశాఖను కాపాడాలని ఉద్యమాలు చేశాయి. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబు 'సేవ్ విశాఖ' నినాదం చేశారు. తాము అధికారంలోకి వస్తే భూములు కాపాడుతామని ప్రకటించారు. వైసీపీ అరాచకాలపై విసిగిపోయిన ప్రజలు కూటమికి పట్టం కట్టారు. అధికారంలోకి రాగానే మదనపల్లెలో జరిగిన ఫైళ్ల 'దహనం'తో ఉలిక్కిపడిన సర్కారు అసైన్డ్, ఇనాం, షరతుగల పట్టా భూముల ఫ్రీహోల్డ్‌పై విచారణకు ఆదేశించింది. దీంతో... సహజంగానే విశాఖలో జగన్ జమానాలో జరిగిన భూముల అక్రమాలు బయటకొస్తాయని అంతా అనుకున్నారు.

**సీన్ రివర్స్....** రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్, ఇనాం భూముల్లో అక్రమాలను గుర్తించేందుకు... డిప్యూటీ కలెక్టర్ ర్యాంకు అధికారులతో విచారణ కమిటీలు ఏర్పాటు చేయించి, అనుమానాలు ఉన్న ప్రతి మండలంలో భూమి రికార్డుల పునఃపరిశీలన చేయించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల ఎకరాల భూముల రికార్డులను పరిశీలించగా... అందులో 5.65 లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్ చేయడంలో అక్రమాలు జరిగాయని లెక్కతేలింది. చిత్రంగా... విశాఖలో మాత్రం ఎలాంటి అక్రమం జరగలేదని తేల్చారు. సెంటు భూమి కూడా పరాధీనం కాలేదని గత అక్టోబరులో అధికారులు నివేదిక ఇచ్చారు. దీనిపై 'విశాఖలో అక్రమాలే లేవట' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం ప్రచురించింది. దీంతో ఉలిక్కిపడ్డ ప్రభుత్వం మరోసారి పరిశీలనకు ఆదేశించింది. డిసెంబరులో అధికారులు రెండో దఫా విచారణ జరిపారు. మరీ ఏం జరగలేదంటే ఏమైనా అనుకుంటారని కాబోలు... ఓ 64 ఎకరాలను జీవో 596కి విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చేశారని తేల్చారు. అయితే ఆ భూమి పదిలంగానే ఉందని, ఎలాంటి రిజిస్ట్రేషన్‌లు జరగలేదని నివేదించారు. రాష్ట్రంలో ఎక్కడా అనుమానాలు, ఆరోపణలు లేనిచోట పరిశీలన జరిపితేనే వేలాది ఎకరాలు చేతులు మారినట్లుగా తేలింది. అలాంటిది... విశాఖ జిల్లాలో ఏ అక్రమం లేదని తేల్చడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. విశాఖ భూ దందాలో ఉత్తరాంధ్ర వైసీపీ పెద్దనేత, జగన్ దగ్గరి బంధువైన ప్రజాప్రతినిధి, ఆయన వారసుడితోపాటు... నాడు జగన్ ప్రభుత్వంలో కీలక హోదాలో పనిచేసిన సీనియర్ ఐఏఎస్, ఆయన వారసుడు, మేనల్లుడు, జగన్ వద్ద పనిచేసిన మరో కీలక అధికారి పాత్ర సుస్పష్టం. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే విశాఖ రాజధాని అవుతుందన్న నమ్మకంతో తాము పోగేసిన అక్రమ సంపాదనను భూములపై ఖర్చుపెట్టారు. కానీ... వారు అనుకున్నదొకటి, అయ్యిందొకటి! కూటమి ప్రభుత్వ విచారణలో ఈ విషయాలు బయటకు రావడం ఆ నేతలకు, అధికారులకు ఇష్టం లేదు.

అప్పుడు వైసీపీ పెద్దాయనతో అంటకాగి... అక్రమాలకు పాల్పడిన అధికారులను కాపాడేందుకు కొందరు సీనియర్లు రంగంలోకి దిగారని... వారివల్లే భూస్కామ్‌పై విచారణ అటకెక్కిందనే ప్రచారం జరుగుతోంది. భూమి రికార్డుల పరిశీలన, విచారణ బృందాల్లో అంతా సొంత మనుషులే ఉండేలా జాగ్రత్త తీసుకుని అక్రమాలకు సమాధికట్టినట్లు తెలుస్తోంది. కూటమి సర్కారు సీరియ్‌సగా తీసుకుని... ఒకటికి రెండుసార్లు విచారణ జరిపించినా ఇదీ పరిస్థితి!

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో విజయం సాధించాలి





**సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిష్టాత్మంగా తీసుకున్నామో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియస్ గా తీసుకోవాలి**

**ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలి**

**కేవలం ఏడు నెలల్లోనే తీసుకొచ్చిన పెట్టుబడులు, రాబోతున్న ఉద్యోగ అవకాశాల గురించి ప్రచారం చేయాలి**

**ఏడేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లింపులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలు వివరించాలి**

**అమరావతి చీఫ్ బ్యూరో జనవరి 30 పల్లె వెలుగు** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంబంధిత జిల్లాల ఇంఛార్జ్ మంత్రులతో సమావేశం అయ్యారు. క ృషా? మరియు గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న ఆలపాటి రాజా, తూర్పు గోదావరి - పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ఇంఛార్జ్ మంత్రులు పూర్తి బాధ్యత తీసుకోవాలని నారా లోకేష్ అన్నారు. ఈ సందరరేగా 2023 లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను లోకేష్ గుర్తుచేసుకున్నారు. అప్పుడు టిడిపి గెలిచిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేశాయని, సాధారణ ఎన్నికలో సాధించిన ఘన విజయానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విజయం నాంది అయ్యిందని అన్నారు. అప్పుడు 8 నెలల ముందే అభ్యర్థులను ఖరారు చేయడం, ప్రతి వారం అభ్యర్థులు, పార్టీలో ముఖ్య నాయకులతో ఒక సమీక్షా సమావేశం నిర్వహించి అనుసరించాల్సిన వ్యూహాల పై చర్చించిన విషయాన్ని మంత్రులకు వివరించారు. సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిషా'త్మకంగా తీసుకున్నమో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియస్ గా తీసుకోవాలని లోకేష్ అన్నారు. ప్రతి ఓటరును పార్టీ శ్రేణులు నేరుగా కలవాలి, సోషల్ మీడియా పెద్ద ఎత్తున వినియోగించుకోవాలి, పట్టణ ప్రాంతాల్లో ఉండే పట్టభద్రుల పై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని లోకేష్ అన్నారు. జగన్ రెడ్డి గారి పాలనలో అప్పుల ఊబిగా మారిన రాష్ట్రాన్ని కేవలం 7 నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా అభివ ృద్ధి బాట పట్టిస్తున్నారో ఓటర్లకు వివరించాలి. ఏడు నెలల్లోనే రూ.6,33,568 కోట్లు పెట్టుబడులు తీసుకురావడం తద్వారా 4,10,125 మంది యువత రానున్న ఉద్యోగ అవకాశాల గురించి వివరించాలి. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలి. ఏడేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లింపులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థ లో తీసుకొస్తున్న మార్పులు, ఉన్నత విద్య ను గాడిన పెట్టేందుకు విసీల నియామకం, రిక్రూట్మెంట్, తదితర అంశాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని లోకేష్ అన్నారు. ఇంఛార్జ్ మంత్రులు అంతా సమావేశాలు ఏర్పాటు చేసుకొని పార్టీ యంత్రాంగాన్ని ఎన్నికల కోసం సన్నద్ధం చేయాలని లోకేష్ అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.





## అత్యాచారం కేసులో ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ఎంపీ అరెస్ట్

**మీడియాతో మాట్లాడుతుండగా అదుపులోకి తీసుకున్న పోలీసులు**


**పెళ్లి చేసుకుంటానని నమ్మించి నాలుగేళ్లుగా అత్యాచారానికి పాల్పడ్డాడని ఓ మహిళ ఫిర్యాదు**

**ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసినా దక్కని ఊరట**

కాంగ్రెస్ ఎంపీ రాకేశ్ రాథోడ్‌ను అత్యాచార ఆరోపణల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. సీతాపూర్‌లోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టుకు తరలించారు.

బాధితురాలు తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి నాలుగేళ్లుగా అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపిస్తూ జనవరి 17న పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనికి సంబంధించిన కాల్ రికార్డింగ్‌లను కూడా పోలీసులకు సమర్పించింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ఈ క్రమంలో బుధవారం ఉదయం ఎంపీ రాకేశ్ రాథోడ్ అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్‌లో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో పోలీసులు ఎంపీని అరెస్టు చేశారు. అంతకుముందు ఇదే కేసులో ఎంపీ - ఎమ్మెల్యే కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ కూడా తిరస్కరణకు గురైంది.




## తెలంగాణ సెక్రటేరియట్ లో ఇద్దరు నకిలీ ఉద్యోగులు

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నకిలీ ఉద్యోగులు దర్జాగా తిరగడం కలకలం రేపింది. ఫేక్ ఐడీ కార్డు మెడలో వేసుకుని అన్ని సెక్షన్లు తిరుగుతూ హల్చల్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సెక్రటేరియట్ లో ఇటీవల నకిలీ ఉద్యోగులు తిరుగుతున్నారని భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. దీంతో నిఘా పెట్టిన ఇంటెలిజెన్స్ శాఖ.. మంగళవారం ఇద్దరు నకిలీ ఉద్యోగులను అదుపులోకి తీసుకుంది. ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ రావు, డ్రైవర్ రవి ఫేక్ ఐడీ కార్డులు తయారుచేసి సెక్రటేరియట్ లో దందా చేస్తున్నారు.

సెక్షన్ ఆఫీసుల్లో తిరుగుతూ అక్కడికి వచ్చిన వారిని మాటల్లో పెట్టి వివరాలు రాబడుతున్నారు. వారి పని పూర్తిచేయిస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేస్తున్నారు. నకిలీ ఉద్యోగుల సమాచారంతో అప్రమత్తమైన సచివాలయ భద్రతా సిబ్బంది, ఇంటెలిజెన్స్ శాఖ అధికారులు నిఘా పెట్టారు. ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ యూసుఫ్, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు చాకచాక్యంగా వ్యవహరించి నకిలీ ఉద్యోగులు ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇద్దరినీ సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు. రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ గా చలామణి అవుతున్న భాస్కర్ రావుతో పాటు డ్రైవర్ రవిని పోలీసులు విచారిస్తున్నారు.

## మహాత్మాగాంధీకి నివాళి అర్పించిన చంద్రబాబు

ఆయన బోధనలు నేటికీ అనుసరణీయమని చెప్పారు. జాతిపితకు మరొక్కసారి ఘన నివాళి అర్పిస్తున్నానని తెలిపారు. మరోవైపు గాంధీ వర్ధంతి సందరరేగా హైదరాబాద్ లో ఈ రోజు మాంసం దుకాణాలను బంద్ చేయాలని బల్దియా కమిషనర్ ఇలంబర్తి ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమించే దుకాణదారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం...

'మన మిత్ర - ప్రజల చేతిలో ప్రభుత్వం' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్ ప్రారంభించారు. పౌర సేవలను అందించడంతో పాటు ప్రజల నుంచి వినతులను స్వీకరించడం, వారికి అవసరమైన సమాచాన్ని అందించడం, వారికి అవసరమైన సర్టిఫికెట్లను జారీ చేయడం వంటి సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుతాయి. దీనికోసం వాట్సాప్ నంబర్ 95523 00009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. మన మిత్ర ద్వారా తొలి విడతలో 161 రకాల సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. తొలి విడతలో ఆర్టీసీ, రెవెన్యూ, మున్సిపల్, ఇంధన, దేవాదాయ తదితర శాఖల్లో సేవలు అందుతాయి. సర్టిఫికెట్లు, పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం ఉండదు. వాట్సాప్ ద్వారా ఏ సమాచారాన్నయినా సందేశాల ద్వారా ప్రజలకు పంపిస్తారు. వర్షాలు, వరదలు, విద్యుత్తు, వైద్యారోగ్యం, సబ్ స్టేషన్ల మరమ్మతులు, పర్యాటకం, మౌలిక వసతులు తదితర సమాచారం అందిస్తారు. వివిధ శాఖలకు సంబంధించిన పలు సర్టిఫికెట్లను వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ట్రేడ్ లైసెన్సులు, ల్యాండ్ రికార్డుల వంటి సర్టిఫికెట్లు పొందవచ్చు. ఆస్తి పన్నులు, విద్యుత్ బిల్లులు వంటివి వాట్సాప్ ద్వారా చెల్లించవచ్చు. వినతులు, ఫిర్యాదులు ఇవ్వాలనుకునే వారు.... వాట్సాప్ నంబర్ కు మెసేజ్ చేస్తే ఒక లింక్ వస్తుంది. అందులో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ టైప్ చేసి... వినతి ఏమిటో టైప్ చేయాలి. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నెంబర్ వస్తుంది. ఆ రిఫరెన్స్ నంబర్ ద్వారా వినతి పరిష్కారం ఎంత వరకు వచ్చిందో తెలుసుకోవచ్చు.

## గుజరాత్‌లో నాలుగేళ్ల బాలుడికి హెచ్ఎంపీవీ వైరస్

**గుజరాత్‌లో ఎనిమిదికి చేరిన హెచ్ఎంపీవీ కేసులు**

**రెండు రోజుల క్రితం దగ్గు, జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన బాలుడు**

**పరీక్షల్లో హెచ్ఎంపీవీ సోకినట్లు గుర్తింపు**

గుజరాత్‌లో నాలుగేళ్ల బాలుడికి హెచ్ఎంపీవీ వైరస్ సోకింది. బాలుడికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని, అతని ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు వెల్లడించారు. దీంతో గుజరాత్‌లో హెచ్ఎంపీవీ కేసుల సంఖ్య ఎనిమిదికి చేరింది. బాలుడికి వైద్య సహాయం అందిస్తున్నామని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వైద్య అధికారి భవిన్ సోలంకి తెలిపారు.

అహ్మదాబాద్‌లోని గోటా ప్రాంతానికి చెందిన ఈ నాలుగేళ్ల బాలుడు రెండు రోజుల క్రితం జ్వరం, దగ్గుతో బాధపడుతూ ఎస్జీవీపీ ఆసుపత్రిలో చేరాడు. తాజాగా, వైద్య పరీక్షల్లో అతడికి హెచ్ఎంపీవీ సోకినట్లు నిర్ధారణ అయింది. బాలుడు విదేశాలకు ప్రయాణించిన దాఖలాలు లేవని అధికారులు తెలిపారు.

## డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు మిత్రుడా? శత్రువా? అని అడిగితే జైశంకర్ సమాధానమిదే

**ట్రంప్ ఒక జాతీయవాది అన్న జైశంకర్**

**భారత్ దేశ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం ఇస్తుందన్న జైశంకర్**

**నరేంద్ర మోదీకి ట్రంప్‌తో మంచి స్నేహముందన్న కేంద్రమంత్రి**




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు మిత్రుడా? శత్రువా? అని అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆసక్తికర సమాధానం చెప్పారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన హన్సరాజ్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తాను హాజరయ్యానని, మనకు ఎంతో గౌరవం లభించిందన్నారు. ఆయన ఒక జాతీయవాది అని తాను విశ్వసిస్తున్నానన్నారు.ట్రంప్ విధానాలతో ప్రపంచ వ్యవహారాల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ, భారత్ మాత్రం దేశ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అమెరికాతో మన బంధం బలంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ట్రంప్‌తో మంచి స్నేహముందన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రభావం పెరుగుతోందన్నారు. కొందరు భారతీయేతరులు తమను తాము భారతీయులుగా చెప్పున్నారని విమర్శించారు. విమానంలోనో, ఇంకోచోటో తమకు సీటు దక్కేందుకు అది ఉపయోగపడుతుందని భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాగా, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారానికి భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు.

## తిరుమలలో చిరుత సంచారం.. భక్తులను అప్రమత్తం చేసిన టీటీడీ




తిరుమలలో చిరుత సంచారం మరోసారి కలకలం రేపుతోంది. తిరుమల శిలాతోరణం వద్ద ఈరోజు సాయంత్రం చిరుతపులి సంచరిస్తున్నట్లు పలువురు భక్తులు గుర్తించారు. వెంటనే వారు తిరుమల తిరుపతి దేవస్థానం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన టీటీడీ అధికారులు, తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం సర్వదర్శనం టోకెన్ల క్యూలైన్ సమీపంలోని అటవీ ప్రాంతంలో చిరుత సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి






**నంద్యాల బ్యూరో. జనవరి 30 . పల్లె వెలుగు**):జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమము నంద్యాల గాంధీ చౌక్ నందు

77 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు.గాంధీ చౌక్ లోని శ్రీ మహాత్మా గాంధీ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు అర్పించడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యం, అహింస బాపూజీ నమ్మిన సిద్ధాంతాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం వంటివి బాపూజీ పోరాట ఆయుధాలు. కుల వివక్ష, మత విద్వేషాలకు ఎదురునిలిచి, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు మన మహాత్మ. బాపూజీ ఆశయాలు, ఆలోచనలు ప్రపంచమంతా శాంతి, సౌభ్రాతృత్వానికి మార్గదర్శకం. భారత ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం.యావత్ భారతజాతి మహాత్మా గాంధీజీ వర్ధంతిని మరియు దేశం కోసం అసువులు బాసిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటూ వారిని కూడా స్మరించుకొని ఘనమైన నివాళి అర్పిస్తున్నాను. మాజీ అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు మాట్లాడుతూ సత్యం అహింస సత్యాగ్రహం ఆయుధంతో బ్రిటీష్ పరిపాలన నుండి విముక్తి గాంధీజీ నాయకత్వంలో మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించింది 1948 జనవరి 30 తేదీన సాయంత్రం ఐదు గంటల 17 నిమిషాలకు ఢిల్లీలో బిర్లా నివాసం వద్ద ప్రార్ధన సమావేశానికి వెళ్తుండగా గాంధీజీని నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు గాంధీజీ మార్గం గాంధీజీ తత్వం సదా సజీవంగా ఉంటాయి నేడు నవభారత సమాజ నిర్మాణం జరగాలంటే గాంధీజీ మార్గాన్ని అహింస శాంతి గాంధీజీ బోధనలను ఆచరణలో ప్రతి భారతీయుడు మార్గదర్శకంగా నిలబడినప్పుడు అదే గాంధీజీకి ఘనమైన నివాళి.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, మాజీ అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, సీనియర్ నాయకులు అహ్మద్ ఖాన్, బండి ఆత్మకూరు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అబ్రహం, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# అంధులకు నూతన వస్త్రాల పంపిణీ





### -గాంధీజీ, లూయీ బ్రెయిలీ లకు ఘన నివాళి

**నంద్యాల అగ్రికల్చర్ . జనవరి 30 పల్లె వెలుగు**):నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, కంటి చూపు దివ్యాంగ ఉద్యోగుల సంఘం, ఐఎంఏ నంద్యాల, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో గురువారం స్థానిక రామకృషా? డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో గాంధీ వర్ధంతి, లూయీ బ్రెయిలీ జయంతి ఉత్సవాలలో భాగంగా అంధులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృషా? అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృషా? విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి.

రామకృషా?రెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్,ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,కంటి చూపు దివ్యాంగుల ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఓబులేసు పాల్గొని ప్రసంగించారు.ముందుగా గాంధీజీ,లూయీ బ్రెయిలీ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.

కంటి చూపు దివ్యాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.దివ్యాంగులకు సహకరిస్తున్న డాక్టర్ లక్ష్మీ సౌజన్య, లయన్స్ క్లబ్ సభ్యులు రవి ప్రకాష్, రామన్న, వెంకటేశ్వర్లను దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రామకృషా?రెడ్డి,డాక్టర్ రవి కృషా?, డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ అంధత్వం అధికమించి అభివృద్ధి పథం లో నడవాలని పిలుపునిచ్చారు. కృత్రిమ మేధ సహకారంతో నూతన కంటి అద్దాలు ఇటీవల హైదరాబాదులో ఆవిష్కరించారని, వాటి సహకారంతో కంటి చూపు లేని వారు అనేక ప్రయోజనాలు పొందడానికి ఆస్కారం ఏర్పడుతుందని, వాటిని నిరుపేద అంధ కళాశాల విద్యార్థులకు ఐఎంఏ ,లయన్స్ క్లబ్ తరపున అందజేస్తామని అన్నారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.కంటి చూపు దివ్యాంగుల ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఓబులేసు, స్పందన అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన దివ్యాంగులు నిరుద్యోగ దివ్యాంగులకు సహకారం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. దివ్యాంగులు చదువులో, క్రీడలలో రాణించి ఉద్యోగాలు సాధించి జీవితంలో పైకి ఎదగడానికి కృషి చేయాలని అన్నారు.ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ నంద్యాల, జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలకు నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు.ఐఎంఏ తరపున భోజన వసతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ అధ్యక్షురాలు డాక్టర్ అరుణకుమారి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, స్పందన అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్,సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు రవి ప్రకాష్, రామన్న, వెంకటేశ్వర్లు, కంటి చూపు దివ్యాంగుల యువజన విభాగం అధ్యక్షులు లింగస్వామి, కంటి చూపు దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బేతంచెర్ల లో నగర పంచాయితీ సర్వ సభ్య సమావేశం.







**బేతంచెర్ల జనవరి 30 పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణం నందు గల నగర పంచాయితీ కార్యాలయంలో,నగర పంచాయితీ చైర్మన్ సీహెచ్.చలం రెడ్డి అధ్యక్షతన గురువారం సర్వ సభ్య సమావేశం జరిగింది. నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశనికి వార్డు కౌన్సిలర్లు మరియు నగర పాలక సిబ్బంది హాజరయ్యారు. వీరు మాతాడుతూ పురపాలక సంఘం ఆర్ధిక వనరులు అభివృద్ధి కొరకు, బేతంచెర్ల పట్టణంలోని మున్సిపల్ ఖాళీ స్థలాలను, అభివృద్ధి పరిచి లీజులకు ఇచ్చుట వల్ల, పుర పాలక సంఘం ఆర్టికంగా అభివృద్ధి చెందుటకు అవకాశం కలుగునని, గౌరవ శాసన సభ్యులు, చైర్ పర్సన్ మరియు కౌన్సిల్ సభ్యుల సూచనల మేరకు ఈ సమావేశంలో చర్చించడమైనది. వచ్చే వేసవి ని దృష్టిలో పెట్టు కొని పట్టణ వాసులకు త్రాగు నీటి సమస్యలు రాకుండా అధికారులు, సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు కలిసి, నీటి ఎద్దడి రాకుండా చూసు కొన వలెనని, ఏ ఏరియాలో నీటి సమస్య తలెత్తినా, వాటిపై వెంటనే తగు మరమ్మత్తులు తీసుకోవాలని చైర్మన్, కమిషనర్, సిబ్బందికి సూచనలు చేశారు. నగర పంచాయితీ పరిధిలో పనిచేయుతున్న శానిటేషన్ మరియు వాటర్ వర్క్స్ సిబ్బందికి బట్టలు,సబ్బులు,నూనెలు, చెప్పులు టవళ్లు, అందించాలని తెలిపారు. వివిధ అంశాలను వార్డు కౌన్సిలర్లు సమావేశంలో లేవనెత్తారు. పట్టణంలో వీధి కుక్కల, పందుల బెడదా పై సమావేశంలో చర్చించారు. 2 లక్షల రూపాయలు సాధారణ విధుల ద్వారా, ఈ సమస్యలను పరిష్కరించు కుందామని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు,నాగ వెంకటేశ్వర్లు ఫర్వీన్, ఇబ్రహీం, పి.ఆదిలక్ష్మీ,నంద్యాలకుమారి, ఆంజనేయులు,రామ్ గోపాల్,నాగ జ్యోతి,హుసేన్ బి,కోట్ల మధు సూధన్, మధు కుమార్,కో అప్షన్ సభ్యులు వై ఎల్లయ్య, అబ్దుల్ రహిమాన్ మరియు నగర పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లేక దూడలకు క్యాల్షియం నట్టాల నివారణ మందుల పంపిణీ..





**వెలుగోడు జనవరి 30 పల్లె వెలుగు** వెలుగోడు మండల వేల్పనూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల మిషన్ లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీ గోవింద నాయక్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పాడి రైతులు పశువుల పెంపకంలో పశు వైద్యాధికారుల సూచనలు పాటించాలని ఆయన తెలిపారు అనంతరం లేగ దూడలకు క్యాల్షియం నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పోతం రామకృషా?రెడ్డి శాఖ అధికారులు గ్రామ సర్పంచ్ సర్దార్ గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యం , అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహోన్నత వ్యక్తి గాంధీజీ




**నంద్యాల ప్రతినిధి. జనవరి 30 పల్లె వెలుగు** :గాంధీజీ చూపించిన బాటలో నేడు ప్రపంచమంతా నడుస్తుండడం భారతీయులుగా మనకు గర్వకారణం అని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు.ఈ సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ నందుగల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెడుతున్న ప్రభుత్వ కూటమి ప్రభుత్వం అన్నారు . ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అహింసా మార్గంలో పోరాటం చేసి విజయం సాదించినది ఒక్క భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమము మాత్రమేనని దానికి కారణం మహాత్మా గాంధీ గారే అన్నారు . మహాత్మా గాంధీ అహింసా మార్గంలో శాంతియుతంగా దేనినైనా సాధించ వచ్చని ప్రపంచానికి చాటి చెప్పారని .ఈరోజు ప్రపంచమంతా ఆయన చూపిన బాటలో నడుస్తుండడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం అన్నారు . గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని భావించి గ్రామ స్వరాజ్యం కోసం గాంధీ గారు కలలు గన్నారని . గ్రామాలలో పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు నిర్మించడం తో పాటు గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి తెలుగుదేశం ప్రభుత్వం గాంధీ గారు కన్న కలలను నిజం చేసిందని . గత వైసిపి ప్రభుత్వం 5 సంవత్సరాల పాలనలో గ్రామ పంచాయతీ నిధులు కూడా దారి మళ్లించి గాంధీజీ ఆశయాలకు తిలోదకాలు ఇచ్చారని. మరలా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహాత్మా గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెడుతుందని. బాపూజీ మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా మన మందరం ఆయన ఈ దేశానికి , ప్రాంచనికి చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామన్నారు.నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి , నంద్యాల టిడిపి అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ పాల్గొని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధాకర్ , రవి , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## హిందువులు పవిత్రంగా భావించే మారేడు వృక్షం



పవిత్రమైనది మారేడు వృక్షం మంత్రాలయం జనవరి30(నంది దినపత్రిక) బేల్ చెట్టు (ఏగల్ మార్మెలోస్) పుష్పించే తర్వాత పండ్లను ఉత్పత్తి చేస్తుంది. భారత దేశంలో, ఏప్రిల్ మరియు మేలో పుష్పించేది, కొత్త ఆకులు కనిపించిన వెంటనే, మరియు సాధారణంగా మార్చి నుండి జూన్ వరకు 10 నుండి 11 నెలల వరకు పండు పండుతుంది. ఏప్రిల్‌లో వికసించే పువ్వులు కీటకాలు, తేనెటీగలు కందిరీగలను ఆకర్షిస్తాయి, ఇవి ఫలించటానికి సహాయ పడతాయి అందువల్ల, బేల్ చెట్టు పుష్పించే తర్వాత పండ్లను ఉత్పత్తి చేస్తుంది మరియు పుష్పించే దశ తర్వాత చాలా నెలల తర్వాత పండు పండిస్తుంది. హిందువులు మారేడు వృక్షాన్ని ఎంతో పవిత్ర మైనదిగా భావిస్తారు.ఆ పరమశివునికి ఎంతో ప్రీతికరం. మారేడు ఆకులు మూడు ఆకులు కలిపి ఒకే ఈనెల ఉంటాయి.ఇవి ఆపరమ శివుడి మూడు కన్నులను సూచిస్తాయి. త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రియాయుధం! త్రిజన్మ పాప సంహారం ఏకబిల్వం శివార్పణం!! అని తలుస్తాము.శివుడికి ఎంతో ఇష్టమైన ఈచెట్టు కిందనే నివాసం ఉంటాడని భావిస్తారు.

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేటి నుంచి వాట్సప్ గవర్నెన్స్ సేవల్ని ప్రారంభించనుంది.

### వాట్సాప్ సేవల కోసం నెంబర్ 9552300009

**నంద్యాల రూరల్, జనవరి 31 పల్లె వెలుగు** దేశంలోనే తొలిసారి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించనుంది. మొదటి విడతలో 161 సేవల్ని వాట్సప్ ద్వారా అందించనుంది. ఇవ్వాళ ఉండవల్లిలో ప్రజావేదిక వద్ద వాట్సప్ గవర్నెన్స్‌ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించనున్నారు తొలివిడతగా దేవాదాయ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలలోని సేవలు వాట్సప్‌లో అందుతాయి. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకాలని ఏపీ సర్కారు నిర?యం తీసుకుంది. పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలని సీఎం ఆదేశాలు వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు 2024 అక్టోబరు 22న మెటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. వేగంగా పౌరసేవలు అందించటం, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ ను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేటివ్ ఆర్టీఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సప్ గవర్నెన్స్ పనిచేస్తుంది. దేవాదాయ శాఖలోని ప్రముఖ దేవాలయాల్లో దర్శనాల టికెట్లు, గదుల బుకింగ్, డోనేషన్ల సేవల్ని అందించాలని నిర?యం తీసుకుంది. రెవెన్యూ శాఖలో దరఖాస్తుల స్టేటస్ ల్యాండ్ రికార్డులు, ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ చేసేందుకు నిర?యం తీసుకుంది. మున్సిపల్ శాఖలో ఆస్తిపన్ను చెల్లింపులు, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు జారీకి నిర?యించింది. ఇతర శాఖల్లో యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రిసిటీ బిల్లులు తదితర సేవల్ని వాట్సప్ పేమెంట్ వ్యవస్థ ద్వారా చెల్లింపులు చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రెండో విడతలో మరిన్ని పౌరసేవల్ని అందించాలని నిర?యించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ ద్వారా తెలుసుకోవచ్చు రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకొనే అవకాశం విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు..

# శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో "ఇన్నోక్వెస్ట్ 2 కే 25" కార్యక్రమం







**నంద్యాల ప్రతినిధి. జనవరి 30 . పల్లె వెలుగు** ):నంద్యాల: శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో "ఇన్నోక్వెస్ట్ 2 కే 25 – ఇన్‌స్పైరింగ్ మైండ్స్, ట్రాన్స్‌ఫార్మింగ్ వరల్డ్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, పరిశోధనా ద ృక్పథాన్ని పెంపొందించేందుకు నిర్వహించబడింది సెమినార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. సుబ్రమణ్యం, పరిశోధన అభివ ృద్ధి విభాగ డీన్ డా. సౌమ్య, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. ఫారూక్, మరియు కార్యక్రమ కోఆర్డినేటర్ %వీం.వీ%. శర్మిలా దేవి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో, ఇన్నోవేషన్ ఇన్క్యుబేషన్ సెంటర్ ను పరిచయం చేసింది. ఈ కేంద్రం స్టార్టప్‌లు, పరిశోధకులు మరియు నూతన ఆవిష్కరణలు మద్దతు ఇవ్వడం కోసం, మెంటార్‌షిప్, ఫండింగ్ సహాయం, మరియు అధిక ప్రమాణాల మౌలిక సదుపాయాలు అందించడానికి ఏర్పాటు చేయబడింది. ప్రిన్సిపాల్ డా. సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సెంటర్ ద్వారా సాంకేతిక అభివ ృద్ధి మరియు ఆర్థిక వ ృద్ధి సాధించడంపై నొక్కి చెప్పారు. ప్రిన్సిపాల్ , ఈ కేంద్రం పరిశోధన మరియు నూతన ఆవిష్కరణలు అభివ ృద్ధి చెందడానికి ప్రేరణ ఇవ్వడం, పరిశ్రమలతో సహకారం పెంచడం, మరియు మానవ వనరుల జ్ఞానాన్ని పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొత్తం 44 స్టూడెంట్ బ ృందాలు పాల్గొని తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించాయి. ఉత్తమంగా ఎంపికైన బ ృందాలకు 1వ, 2వ, 3వ బహుమతులు అందించగా, మిగిలిన విద్యార్థులకు పాల్గొన్నందుకు సర్టిఫికేట్‌లు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, పరిశోధన మరియు ఆవిష్కరణలకు మార్గదర్శకంగా నిలిచే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని కళాశాల అధికారులు తెలిపారు.

## విద్యుత్తు సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలి

### సీపీఎం జీపు జాత.



**బనగానపల్లె జనవరి 30 పల్లె వెలుగు** విద్యుత్ సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఎం పార్టీ బ ృందం గురువారం కోయిలకుంట్ల పట్టణంలో స్థానిక పంచాయతీ సర్కిల్ నందు జీపూజాత చేపట్టారు. ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా నాయకులు ఎం సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, జిల్లా నాయకులు నరసింహ, బాల వెంకట్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 2,3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ అదేవిధంగా రాబోవు మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీ చేసే ప్రధానమైన పోరాటాలు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ఆదానితో ఒప్పందం చేసుకున్న సౌర విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను బిగించకూడదని, సర్ఛార్జీలు ,ట్రూఆఫ్ చార్జీలు వసూలు చేయకూడదని నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు తగ్గించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు నాగరాజు, సుబ్బరాయుడు, సుబ్బయ్య, అంగన్వాడి టీచర్లు వెంకటలక్ష్మి, సరస్వతి, స్వఛభారత్ కార్మికుల నాయకులు త్యాగరాజు, మద్దమ్మ ఆటో యూనియన్ నాయకులు రఘు ,సిపిఎం జిల్లా నాయకులు నాయక్, కోయిలకుంట్ల సిపిఎం మండల నాయకులు వెంకటేష్, రవికుమార్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తాం

### -తహసిల్దార్ ఉమారాణి, ఎస్సై కేశవ



**కొత్తపల్లి: జనవరి 30 పల్లె వెలుగు** పిబ్రవరి నెల 2 వతేదిన కొలనుభారతి క్షేత్రానికి వసంత పంచమి వేడుకలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామని తహసీల్దార్ ఉమారాణి, ఎస్సై ఎం.కేశవలు అన్నారు. గురువారం మండల పరిధిలోని శివపురం గ్రామ శివరాల్లోని కొలనుభారతి క్షేత్రంలో పనులను సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటనాయుడుల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ అమ్మవారి పుట్టినరోజు పురష్కరించుకొని నిర్వహించే వసంత పంచమికి కొలనుభారతిదేవి ఆలయానికి వచ్చే భక్తులకు, సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలిగించమన్నారు. త్రాగునీరు, భోజనాలు, క్యూలైన్లు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, మహిళలకు దుస్తులు మార్చుకొనేందుకు రూంలు, వాహనాలకు పార్కింగ్ స్థలం, ట్రాఫిక్ నియంత్రణ, అక్షరాభ్యాసాలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా చారఘోషిని నది పూడికతీత పనులు పరిశీలించి ఆలయ పరిసరాలు, సప్తశివాలయాల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్, మండల సర్వేయర్ అనూషరాణి, పంచాయతీ కార్యదర్శి అజ్మతున్నీస, దేవాదాయ శాఖ సిబ్బంది. రామసుబ్బయ్య, ఆలయ అర్చకులు, సిబ్బంది ఉన్నారు.



## వేరుశనగ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**కర్నూలు పల్లె వెలుగు .** ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వేరుశనగ పంటను రాష్ట్ర ప్రభుత్వమే క్వింటాం 10 వేల రూపాయలకు కొనుగోలు చేయాలని కర్నూలు మార్కెట్ యార్డులో ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు అధ్యక్ష తన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లలో వేరుశనగ ధర పూర్తిగా పతనమయింది కావున రాష్ట్ర ప్రభుత్వమే ఆయిల్ పెడ్ ద్వారా క్వింటాం 10 వేల రూపాయలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు వేరుశనగ ధర పంట రాకముందు ఒక క్వింటం 8 వేల రూపాయలు వరకు ధర పలికిందని రైతులు దగ్గర నుండి పంట మార్కెట్లకి వచ్చేలోగా హఠాత్తుగా 4500 ధర పడిపోయిందని దీనివల్ల వేరుశనగ రైతులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారని ఒక ఎకరం వేరుశెనగ పంట పండించడానికి దాదాపు 60 వేల రూపాయలు ఖర్చు వస్తుందని ఇంత పెట్టుబడిని రైతులు అప్పుచేసి మరి పెడితే పంట పండిన తర్వాత గిట్టుబాటు ధర రాక మరి కొన్నిచోట్ల వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి తక్కువ ధరలకే రైతుల నుండి వేరుశనగ పంట కజేయాలని చూస్తున్నారని దీనివల్ల ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు శ్రమకు తగ్గ ఫలితం రాకుండా తీవ్ర నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సిండికేట్ గా ఏర్పడిన వ్యాపారులపై చర్యలు తీసుకోవడమే కాకుండా ఆయిల ఫెడ్ ద్వారా వేరుశనగ పంట క్వింటం పదివేల రూపాయలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లాలోని ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి గారి ద ృష్టికి వేరుశనగ రైతుల కష్టాలను తీసుకెళ్లి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి వేరుశనగ రైతులను ఆదుకునేంత వరకు ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి మహేష్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, నగర నాయకులు రాముడు ఆచారి కటర్కొండ బొందిమడుగుల రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ మహాత్మా గాంధీ గారి సేవలు చిరస్మరణీయ

**కర్నూలు పల్లె వెలుగు** జనవరి 30 న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మన జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి కార్యాలయంలోజిల్లా వైద్య మరియు ఆరోగ్యాశాఖాధికారి డాక్టర్. %ఛా%. శాంతి కళ విగ్రహానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. అమర వీరుల త్యాగాలను గుర్తుచేసుకొని వారికి నివాళి అర్పించడంతో పాటు దేశం కోసం ప్రాణాలు అర్పించిన మన దేశ నాయకులకు, మహానీయులకు వినమ్రంగా వందనం చేశారు. ఈ కార్యక్రమంలోడాక్టర్. %ఞామీ% ఉమా .డాక్టర్. శైలేష్ . డాక్టర్. రఘు , డాక్టర్ %తీవంష్ట్రఝ% , డాక్టర్. రామతులసి ,%ఞాంచీ% అన్నపూర? , డెమో శ్రీనివాసులు శెట్టి , %బూ% హేమసుందరం గారు,పరిపాలనధికారి అరుణ గారు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నరు.



## బాల అకాడమీ పాఠశాలలో గాంధీజీ వర్ధంతి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 30 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో జనవరి 30వ తేదీన అనగా గురువారం గాంధీజీ వర్ధంతిని జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండ్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీలత విచ్చేసి మాట్లాడుతూ జాతి పితగా పేరు పొందిన మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవను ఆయన జీవిత విశేషాలను గురించి చాలా చక్కగా వివరించారు. గాంధీజీ 1948 జనవరి 30వ తేదీన న్యూఢిల్లీలోని బిర్లా హౌస్ లో 78 సంవత్సరాల వయసులో మరణించారని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతిపితను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి,



**ఆత్మకూరు జనవరి 30 పల్లె వెలుగు** అహింసే ఆయుధంగా శాంతి మార్గంలో పోరాటాలు చేస్తూ స్వాతంత్ర్య తెచ్చేందుకు తెల్లవారిని తరిమి కొట్టిన జాతిపిత మహాత్మా గాంధీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని రైతు సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మోమిన్ మునీర్ భాష రైతు సేవా సంఘం నాయకులు బైరాపురం బైరాపురం మహబూబ్ భాషలు అన్నారు, గురువారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల టర్నింగ్ లోని రైతు సేవా సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ అహింసను ఆయుధంగా చేసుకుని శాంతియుతంగా పోరాడి యావత్ భారత జాతికి స్వేఛస్వతంత్రయలో అందించిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు, గాంధీజీ కలలు కన్నా కళలను నెరవేర్చేందుకు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ గాంధీని ఆదర్శంగా తీసుకొని నవ సమాజ నిర్మాణానికి పాటు పడాలన్నారు, ఈ కార్యక్రమంలో మారుసగారి ఇమామ్, టైగర్ బాబు, నాయబ్ సయ్యద్ అసదుల్లా, షరీఫ్ సముద్రాల శికామణి, రాజమతే గారి ఇబ్రహీం, కళ్ళు బండి శేఖర్, మోమిన్ మభూస, ఉమ్మరే అలీ గారి నసరుద్దీన్, మురాహరి అబ్రహం, మారుస నభిస, భైరాపురం అక్బరుద్దీన్, వస్తాద్ గారి మాలిక్, పెద్దలింగమూర్తి, ముసలముడు రసూల్, సలాం ఖాన్, పొల్పురి అన్వర్, పోల్పురి షరీఫ్, రహమత్ ఖాన్, మంగలి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రం తీస్తే రోగం పట్టేస్తుంది..

### చీడపీడలపై సమగ్ర పరిష్కారం...

### ఏఓ పవన్ కుమార్..

**వెలుగోడు జనవరి 30 పల్లె వెలుగు** కేంద్రం రూపొందించిన "నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం" యాప్ ద్వారా రైతులు చీడపీడలను ఫోటో తీసి పంపితే నిపుణుల సలహాలు పొందవచ్చు అని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ..ఇప్పటికే వెలుగోడు మండలంలోని 11 రైతు సేవా కేంద్రల సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎన్ పిఎస్ఎస్ యాప్ ద్వారా వివిధ పంటల్లో చీడపీడల ఛాయాచిత్రాలను తీసి సస్యరక్షణ చర్యలు పొందే ఆప్ పనితీరుపై అవగాహన కలిగి ఉన్నారు. మొక్క నాటిన దశ నుండి దిగుబడి వచ్చే వరకు పురుగు మందులతోనే పంట సాగు చేయాల్సిన విషయంపై కేంద్రం ద ృష్టి పెట్టి, చీడలను పసిగట్టే యాప్ కనిపెట్టింది. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని సమిష్టిగా వ్యవసాయ రైతులు అవగాహన కలిగి దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు. సకాలంలో చీడపీడలు గుర్తించి, సస్యరక్షణ చర్యలు చేపట్టకుంటే నష్టం తప్పదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో సమగ్ర సస్యరక్షణ చర్యలు రైతులకు తెలియజేసేలా ప్రత్యేకంగా సాంకేతికతను అందుబాటులోకి తెచ్చింది. పంటలకు చీడపీడలు పడితే.. ఫోన్ లో ఫోటో తీసి పంపితే చాలు క్షణాల్లో సస్యరక్షణ చర్యలను నిపుణులు తెలియజేస్తారు. కొత్త యాప్ ద్వారా.. కేంద్ర ప్రభుత్వం జాతీయ చీడపీడల నిఘా వ్యవస్థ మొబైల్ యాప్ ను "నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం (ఎన్‌పిఎస్ఎస్)" పేరుతో సిద్ధం చేసింది. ఏఐ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ సాయంతో రైతులకు తక్షణమే శాస్త్రీయ పద్ధతిలో సలహా, సేవలు అందించేందుకు ఫోటో రిపోజిటరీ సేవలను అందిస్తోంది. యాప్ లో వరి, వేరుశెనగ, చెరకు, మామిడి, మిరప, టమాటా పంటల వివరాలు అందరికీ సస్యరక్షణ చర్యల్ని పొందే అవకాశం ఉన్నదని ఏఓ పవన్ తెలిపారు. ఎప్పటికప్పుడు పంటల సమాచారం, సస్యరక్షణ సలహాలు పొందవచ్చు. పంట పేరు నమోదు చేస్తే ఏ పురుగు సోకింది, తెగుళ్లు ఉన్నాయా, లక్షణాలు ఎలా ఉంటాయి, నివారణ చర్యలు ఎలా చేపట్టాలి అనే సమగ్ర సమాచారం రైతులకు క్షణాల్లో వస్తుంది. తద్వారా సమయం, డబ్బు ఆదా అవడమే కాక, వెంట దిగుబడులు పెరుగుతాయి అని ఏవో తెలిపారు



# భారతీయ రజక విద్యా సేవా సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన రుద్రవరం ఎస్సై వరప్రసాద్.

## రజకుల సమస్యలపై దృష్టి పెట్టాలి. రాష్ట్ర నాయకులు ఆలవ కొండ మద్దిలేటి.



**రుద్రవరం ప్రతినిధి జనవరి 30 పల్లె వెలుగు** మండల కేంద్రమైన రుద్రవరంలో ఎస్సై వరప్రసాద్ చేతుల మీదుగా రజక నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు ఆలవ కొండ మద్దిలేటి మాట్లాడుతూరజకులు దశాబ్దాలుగా కులవ ృత్తి చేస్తూ ఆర్థికంగా వెనుకబడి జీవితాలను గడుపుతున్నారని రజక సమస్యలపై ద ృష్టి పెట్టాలని పేర్కొన్నారు. రజకులకు తగిన ఆర్థిక పురోభివ ృద్ధి, మరియు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి వారిని ఆర్థికంగా ఆదుకుంటామని హామీలు గుప్పిస్తూ అధికార పీఠం ఎక్కిన తర్వాత రజక సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. నేటికీ రజకులు సొంత ఇల్లు లేక స్థలాలు లేక అర్హత ఉన్నా పింఛన్లు రాక రేషన్ కార్డులు లేక మరి దోబిగాట్లు, ఉతికిన గుడ్డలు ఆరేసుకోవడానికి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాలలో ధోబి గాట్లు ఉన్న అవి దురాక్రమనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రజకుల పై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, దౌర్జన్యాలు నేటికీ కొనసాగుతుండడం దురద ృష్టకరమన్నారు. ఇలాంటివి పునరావతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని కల్పించాలన్నారు. కూటమి ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని, రజకులు సబ్సిడీ లోన్స్ అందిస్తామని, అదేవిధంగా ఆదరణ పథకం కింద పనిముట్లు అందజేస్తామని చెప్పడం జరిగిందని, ఇచ్చిన హామీని త్వరత గతిన అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వ నగర్ రాము, రుద్రవరం మండలం నాయకులు ముసలయ్య, గాలయ్య, వెంకటేశ్వర్లు, మౌలాలి, మండల యూత్ నాయకులు మౌలాలి, గోపి, పకీరయ్య, నరసింహులు, బాలు, రమణ పాల్గొన్నారు.

# గాంధీజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

## నరసాపురం గ్రామసభలో గాంధీజీకి నివాళులు



**రుద్రవరం ప్రతినిధి జనవరి 30 పల్లె వెలుగు** :మండలంలోని నరసాపురం గ్రామంలో గల సచివాలయంలో గురువారం నాడు నిర్వహించిన గ్రామసభలో గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంత కుమారి, నర్సాపురం వైద్యాధికారి డి. బాబు, హెల్త్ అసిస్టెంట్ ఏ. నాగప్రసాద్ మరియు ప్రాథమిక వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రతి ఒక్కరూ గాంధీ గారిని ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

# విద్యుత్ చార్జీలు తగ్గింపు, ట్రూ అప్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల రద్దుకై పోరాటాలకు సిద్ధం కండి




**పరిశ్రమల స్థాపన, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం యువత ఉద్యమించండి.**
**రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర సాధనకై పోరాడండి.**
**విద్య, వైద్యం, ఉపాధి, కూడు, గూడు, గుడ్డ సాధనకై ఉద్యమించండి.**
**సిపిఎం రాష్ట్ర నాయకులు పిలుపు.**

**ఆళ్లగడ పల్లె వెలుగు** సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రచార జాతకు ఆళ్లగడ్డ లోని నాలుగు రోడ్ల కూడలి నందు సిపిఎం, సిఐటియు, రైతు సంఘం నాయకులు స్వాగతం పలికి , బైక్ ర్యాలీతో సంతమార్కెట్ వద్ద వరకు ర్యాలీగా, జాతను తీసుకువెళ్లి , మార్కెట్ సెంటర్ వద్ద కళాకారులు పాటలు డప్పుల తో ప్రచారం నిర్వహించారు. సిపిఎం జిల్లా నాయకులు టి. రామ చంద్రుడు, మండల నాయ కులు శంకర్, సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శిశ్రీనివాసులు, ఆళ్లగడ్డ పట్టణ కార్యదర్శి రమేస్, జేఏసీ నాయకులుభాష, షేక్షావలి వెంకటయ్య తో పాటు కార్మికులు జాతకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రామచంద్రుడు రాష్ట్ర నాయకులు నాగ రాజు గార్లు మాట్లాడుతూ నవంబర్1,2,3, తేదీన సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు నెల్లూరు లో జరుగుతున్నాయి అని, మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా రైతులు,కూలీలు, కార్మికుల, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజా సమస్యలు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించి రాబోయే మూడు సంవత్సరాలలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రణాళిక బద్ధంగా పోరాటాలు నిర్వహించుటకు ప్లాన్ జరుగుతుందన్నారు. ఇప్పటికే దేశంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలందరిపై భారాలు పడుతున్నాయని, కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు అందడం లేదని, అప్పులు ఎక్కువయ్యిఆత్మహత్య లుచేసుకునే పరిస్థితి ఉందన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలు ట్రూ అఫ్%శ్రీ%చార్జీలు , స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలందరిపై భారం పడుతుందన్నారు. విద్యుత్ ఛార్జీలుపెరుగుదలకు వ్యతిరేకంగా ప్రజలందరూ రాజకీయా లకతీతంగా ఉద్యమించాలని వారు కోరారు. ఎన్నికల కంటే ముందు కూటమి ప్రభుత్వం అనేక రకాల హామీలను , పథకాలను అమలు చేస్తానని చెప్పి నది. ఇప్పటివరకు వాటి అమలు కోసం నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రైతాంగానికి ఇస్తామన్న 20000 పెట్టుబడి సహాయం ఇవ్వలేదు. ఎఫ్ సి ఐ, మార్క్ఫెడ్, నా ఫెడ్ ల ద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పుతున్న ప్రభుత్వాలు ఆచరణలో నంద్యాల జిల్లాలో ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదన్నారు. పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతను ద ృష్టి మరలచడం కోసం కేంద్ర ప్రభుత్వం మతోన్మాద చర్యలు చేపట్టడం, పార్లమెంటులోనే రాజ్యాంగ నిర్మాతను అవమానకరంగా మాట్లాడడం వంటి ప్రచారం వడగడుతుందన్నారు. కావున రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసే అనేక రకాల పోరాటాలలో నియోజకవర్గ ప్రజలు రాజకీయాలకు కుల మతాలకతీతంగా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పి. నరసింహ, వి. బాల వెంకట్, రమేష్ నాయక్, ప్రజానాట్యమండలి కళాకారులు నాగరాజు, వెంకటయ్య, రిటైర్డ్ యుటిఎఫ్ నాయకులు రామసుబ్బారెడ్డి గారు పాల్గొన్నారు

# సోమవారం భాగ్యోదయ హై స్కూల్ నందు అక్షరాభ్యాసం కార్యక్రమం.

**3 న భాగ్యోదయ హైస్కూల్ లో అక్షరాభ్యాస కార్యక్రమం.**

**3 న భాగ్యోదయ హైస్కూల్ లో అక్షరాభ్యాస కార్యక్రమం.**



**బేతంచెర్ల జనవరి 30 పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణంలో గల భాగ్యోదయ హై స్కూల్ నందు 03/02/2025 సోమవారం నాడు ఉదయం 9 గంటలకు వసంత పంచమి ని పురస్కరించుకొని ప్రముఖ బాసరా క్షేత్రము నుండి తీసుకొని వచ్చిన శ్రీ సరస్వతీ దేవి విగ్రహము ఎదుట ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని శ్రీ భాగ్యోదయ హై స్కూల్ చైర్మన్ కానాల నాగ లక్ష్మీ దేవి తెలిపారు. పూజానంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహింప బడునని చైర్మన్ తెలిపారు. అక్షరాభ్యాసం లో పాల్గొను చిన్నారులు వారి వెంట కొత్త పలక, ఒక టెంకాయ తెచ్చు కొన వలయునని తెలిపారు. పూర్తి వివరాలకు 93 94 23 95 96 నెంబరుకు సంప్రదించ గలరు.

# వైసిపిని బలోపేతం చేసేందుకు నామినేటెడ్ పదవుల్లో యువతకు ప్రాధాన్యత,

## నియోజకవర్గం ఎస్టీ గిరిజన అధ్యక్షులుగా శివ శంకర్ నాయక్, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులుగా వరకవి నాగరాజు,





**ఆత్మకూరు జనవరి 30 పల్లె వెలుగు** వైయస్సార్ సిపి పార్టీ కోసం అహర్నాశలు శ్రమించి జెండా మోసిన ప్రతి యువ నాయకుడికి సముచిత స్థానం కల్పిస్తూ పార్టీని బలోపేతం చేసే దిశగా వైసిపి ముందుకు సాగుతుంది, ఇందులో భాగంగా వైసీపీ పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు శ్రీశైలం నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి అన్ని వర్గాలకు ప్రజలకు సము చిత స్థానం కల్పిస్తూ నామినేటెడ్ పదవులను కేటాయించారు, ఎస్టి గిరిజన నియోజకవర్గ అధ్యక్షులుగా శివ శంకర్ నాయక్, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులుగా వరకవి నాగరాజు లను నియమిస్తూ బాధ్యతలు అప్పగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం ఒక్క వైసీపీ పార్టీలోనే సాధ్యమని అన్నారు, పార్టీ కోసం సైనికుల పనిచేసిన తమకు నామినేటెడ్ పదవులు కేటాయిస్తూ పార్టీ కోసం మరింత పనిచేసేలా ప్రోత్సహిస్తున్న జగన్. కు శిల్ప చక్రపాణి రెడ్డికి రుణపడి ఉంటామన్నారు, మాపై నమ్మకంతో పదవులను అప్పగించి శిల్ప చక్రపాణి రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, లకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలుపుతూ వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం సైనికుల పనిచేస్తామని అన్నారు, శిల్ప చాకత్వంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ కోసం పని చేస్తామన్నారు,

# కర్నూలు రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు,





## ఎంవిఐ, ఎస్ నాగరాజు నాయక్

**కర్నూలు పల్లె వెలుగు** ....కర్నూలు జిల్లా, కర్నూలు మండలం, బి తాండ్రపాడు లోని రవాణా శాఖ కార్యాలయంలో 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి, ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్ నాగరాజు నాయక్, ఎం వి సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వాహనాదారులకు సూచనలను తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఎల్ఎల్ఆర్, వాహనల ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం రవాణా శాఖ కార్యాలయం కు వచ్చిన వాహనాదారులకు డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన గూర్చి తెలియజేస్తూ, ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు. అతివేగం రేష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా వాహనదారులు డ్రైవర్లు సెలోఁనే మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహంలో ఉంచుకొని వాహనాలు నడపాలని ఇన్స్పెక్టర్లు తెలియజేశారు. ఆటో రిక్షా డ్రైవర్లు పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించరాదనీ ఆటో డ్రైవర్లకు తెలిపారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం వాహనదారులు మరియు డ్రైవర్లతో రహదారి భద్రత నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు ఎస్ నాగరాజ నాయక్, ఎంవి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి బాబు కిషోర్, ఎన్ గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ విజయ భాస్కర్ చలపతి మరియు హోంగార్డులు వాహనదారులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్య సాధనలో.. బ్యాంకర్ల సహకారం అవసరం...!

## ప్రత్యేక డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

**కడప, చిబ్ బ్యూరో జనవరి 30 పల్లె వెలుగు** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో.. బ్యాంకర్ల ఆర్థిక సహకారం ఉంటేనే.. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ప్రత్యేక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ డిసిసి డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ డి ఎల్ ఆర్ సి బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఎళీళీణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి, బీసీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా అర్హులైన నిరుద్యోగులకు వివిధ రకాల సెక్టార్ల ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించేందుకు సబ్సిడీ రుణాలను అందిస్తోందన్నారు. ఎస్సి కార్పొరేషన్ ద్వారా 810 యూనిట్లకు, బీసీ కార్పొరేషన్ ద్వారా 1863 యూనిట్లకు, కాపు సంక్షేమ కార్పొరేషన్ ద్వారా "చంద్రన్న స్వయం ఉపాధి" క్రింద 379 యూనిట్లకు, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 1723 యూనిట్ల ఏర్పాటు కోసం ఆయా శాఖలు ద్వారా రుణాలను మంజూరు చేయనుందన్నారు. మార్చి మాసంలో గ్రౌండింగ్ కానున్న ఈ యూనిట్లపై బ్యాంకర్లు, సంబందిత ఫైనాన్స్ కార్పొరేషన్ల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఏపీ ఓ బి ఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, వారికి ఆర్థిక చేయుతనివ్వడంలో, ప్రభుత్వ ఆశయం నెరవేర్చడంలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ఇవేకాకుండా కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక రకాలయిన సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. అభివ ృద్ధి తిరోగమనంలో ఉన్న ఆయా బ్యాంకు శాఖలు అందుకు కారణాలను తెలియజేయాలన్నారు. అలాగే.. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా", ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు, పిఎం విశ్వకర్మ వంటి ప్రభుత్వ పథకాలతో పాటు.. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు.

గ్రామాల్లోని సచివాలయాల పరిధిలో బ్యాంకింగ్ సేవలను విస్త ృతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. సురక్షితమైన డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని సూచించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ముందుగా.. ... డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు.




ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్దనం, నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సీఈఓ రాజామణి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, ఎస్సి, మైనారిటీ కార్పొరేషన్ ఈడీ డా. వి.బ్రహ్మయ్య, బీసీ కార్పొరేషన్ ఈడీ జయసింహ, పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా, వివిధ బ్యాంకుల ప్రతినిధులైన జిల్లా మేనేజర్లు, ఆర్.ఎం.లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పద్దులకు పచ్చజెండా







## నగరపాలక సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ఆమోదం
## రూ.6.79 కోట్ల ఖర్చుకు 17 తీర్మానాలకు గ్రీన్ సిగ్నల్
## నడకబాటల మీదున్న దుకాణదారులు అద్దె చెల్లించరాదు
## సమస్యలపై పాలకవర్గం సుదీర సుదీర్ఘ చర్చ
## కూడళ్ళలో ఫ్లెక్సీలు ఏర్పాటు నిషేధం

కర్నూలు పల్లె వెలుగు .. కర్నూలు నగరపాలక సంస్థ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను పాలకవర్గం ఆమోదించింది. రూ.291.67 కోట్లతో అధికారులు ప్రతిపాదిత బడ్జెట్ ప్రవేశపెట్టగా, కార్పొరేటర్లు పలు సందేహాలకు వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక కౌన్సిల్ హాలులో మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన బడ్జెట్, సాధారణ సమావేశం నిర్వహించారు. తొలుత జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందరరేగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం బడ్జెట్‌లోని అంశాలను అధికారులు చదివి వినిపించారు. మొత్తం ఆదాయం రూ.363.99 కోట్లు, ఖర్చు రూ.162.77 కోట్లు, రెవెన్యూ ఆదాయం రూ.201.22 కోట్లు, ప్రభుత్వ గ్రాంట్లు రూ.162.77 కోట్లు, మూలధన రాబడి రూ.138.69 కోట్లు, నికర మిగులు రూ.72.31 కోట్లుగా అంచన వ్యయం చూపించారు. అనంతరం సాధారణ సమావేశం నిర్వహించి, 17 అంశాలపై చర్చించి, ఆమోదం తెలిపారు. రూ.6.79 కోట్లతో వివిధ అభివ ృద్ధి పనుల కేటాయింపునకు పచ్చ జెండా ఊపారు.ఇక కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలకు కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సమాధానం ఇచ్చారు. కూడళ్ళలో బ్యానర్లు నిషేధిస్తామని, ఏర్పాటు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. మహనీయులను అందరూ గౌరవించాలని, వారి విగ్రహాలు కనబడకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. పైగా దానివల్ల ప్రమాదం జరిగే అవకాశం సైతం ఉందన్నారు. పార్కు స్థలాల ఆక్రమణలను కట్టడి చేస్తామని, పార్కుల వద్ద ఎంట్రీ రుసుమును ప్రైవేటు వ్యక్తులు వసూలు చేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పార్కు స్థలాల వద్ద ప్రహరీ గోడలు, బోర్డుల ఏర్పాటు చేస్తామన్నారు. వారంలోపు భారత జంతు సంక్షేమ మండలి నుండి ప్రాజెక్ట్ రికగ్నేషన్ సర్టిఫికెట్ (లైసెన్స్) వస్తుందని, వచ్చిన వెంటనే కుక్కలకు కుటుంబ సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలను ప్రారంభిస్తామన్నారు. చెత్త వాహనాలు మరమ్మతులు వేగవంతం చేస్తామన్నారు. రహదారులపై దుకాణం ఏర్పాటు చేసి, అద్దెలకు ఇస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దుకాణదారులు ఎవరికి అద్దె చెల్లించవద్దని సూచించారు. పారిశుద్ధ్య పనులు మరింత మెరుగుపరిచేందుకు మరో రెండు డోల్జర్లు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**ఆమోదించిన తీర్మానాలు..**

1. 15వ ఆర్థిక సంఘం 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2వ విడత నిధులు రూ.15,60,12,349 ల వినియోగానికి సంబంధించి జరిగిన పనులను ధ ృవీకరించారు.
2. 15వ ఆర్థిక సంఘం 2023-2024వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.16,23,57,967 లతో 15 రకాల అభివ ృద్ధి పనులకు చేపట్టుటకు, రూపొందించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుటకు ఆమోదం తెలిపారు.
3. 6వ వార్డు గరీబ్ నగర్, బడివీధి ప్రాంతాల్లో రూ.35 లక్షలతో రహదారులు, మురుగు కాలువలు నిర్మించుటకు ఆమోదం తెలిపారు.
4. 35వ వార్డు ఉమా మహేశ్వర నగర్ రూ.42 లక్షలతో రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపారు.
5. 37వ వార్డు శాంతి నగర్ నందు అధ్వానంగా ఉన్న రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టుటకు రూ.50 లక్షల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపారు.
6. 34వ వార్డు నిర్మల్ నగర్ నందు ఈఎల్‌యస్‌ఆర్ ట్యాంకు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుటకు రూ.27 లక్షలు మంజూరు చేశారు.
7. 39వ వార్డు బంజార కాలనీలో రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయుటకు ఆమోదించారు.
8. చెక్‌పోస్ట్ సమీపంలో జోహారపురం రోడ్డున పెట్రోల్ పంపు ఏర్పాటుకు (జిల్లా కలెక్టర్ ద్వారా అందిన నకలు) నిర్వాహకులు వై.నర్సిరెడ్డికు నిరభ్యంతర పత్రం జారీ చేయుటకు ఆమోదించారు.
9. 3వ వార్డు సాగ్ మండి, మొఘల్ పుర, బండిమెట్ట ప్రాంతాల్లో రహదారుల సమస్య, మురుగు కాలువల నిర్మాణానికి రూ.40.00 మంజూరు చేశారు.
10. 16వ వార్డు బుధవారపేట నందు మురుగునీటి కాలువల నిర్మాణానికి రూ.18.50 లక్షలు కేటాయించారు.
11. 19వ వార్డు నాజర్ కాలనీ, మల్లికార్జున నగర్ నందు రూ.33 లక్షలతో డిస్పోసల్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.33 లక్షలు మంజూరు చేశారు.
12. 20వ వార్డు బద్రినాథ్ నగర్, ధనలక్ష్మి నగర్ నందు మురుగు కాలువల సమస్య పరిష్కారానికి రూ.53.25 లక్షలు కేటాయింపు.
13. 21వ వార్డు గురుకుల పాఠశాల నుండి ప్రధాన రహదారి వరకు రూ.24.50 లక్షలతో అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ఆమోదించారు.
14. 46వ వార్డులో నరసింహా రెడ్డి నగర్ నుండి శ్రీ కిచెన్స్ వరకు మురుగు కాలువల నిర్మాణానికి రూ.40.20 లక్షలు కేటాయించారు.
15. నగరపాలక నందు పనిచేస్తున్న 200 తాత్కాలిక పారిశుద్ధ్య కార్మికుల సేవలను జులై 31 నాటి వరకు పొడిగిస్తూ, ఒక్కొక్కరి రూ.15,000/- చొప్పున చెల్లించుటకు అగు రూ.1.71 కోట్లను మంజూరు చేశారు.
16. గత ఏడాది ఏప్రిల్ 1 నాటికి పనులు దక్కించుకుని, ప్రారంభించని 160 పనులు, 25% శాతంలోపు చేసిన 3 పనులను రద్దు చేశారు.
17. కర్నూలు నగరపాలక సంస్థ మాస్టర్ ప్లాన్ అభివ ృద్ధి, ఆదాయం పెంపు, తదితర సాంకేతిక పనులను చేపట్టుటకు తక్కువగా కోట్ చేసిన శ్రీవాస్త కన్సల్టెన్సీ ఏజెన్సీకు రూ.94.40 లక్షలతో పనులు అప్పగించేందుకు అనుమతి ఇచ్చారు.

## నగరంలోని అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలిగేలా చూడండి. - కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 30 పల్లె వెలుగు నగరంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధి 50 వ వార్డులోని భూపాల్ హౌసింగ్ కాలని, తిమ్మినాయుడు పాలెం, అరుంధతివాడ, గరుడాద్రి నగర్, శ్రీనివాస నగర్ తదితర ప్రాంతాల్లో గురువారం ఉదయం కార్పొరేటర్ అనిల్ కుమార్, ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ, ప్లానింగ్ అధికారులు, సిబ్బందితో కలసి పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన వినతులను పరిశీలించారు. వర్షాల సమయంలో కొండపైన పడే నీరు మా వీధుల్లోకి రావడంతో ఇబ్బంది పడుతున్నామని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సి.సి.రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మించాలని, త్రాగునీరు సకాలంలో పంపిణీ చేయాలని ప్రజలు కోరారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల వలన కాలనీలోనికి వచ్చే నీటిని మళ్లించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. త్రాగునీరు పంపిణీ చేసే సమయాన్ని ప్రజలకు తెలియ చేయాలని అన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని, ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్త తొలగించి, ప్రతి రోజు చెత్త సేకరణ చేయాలని హెల్త్ సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన చోట సి.సి.రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. పన్నులు సకాలంలో వసూలు చేయాలని, ఖాళీ ప్రాంతాలకు పన్నులు వేయాలని అన్నారు. రోడ్లలో ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. వెంకట ప్రసాద్, ఎలక్ట్రికల్ డి.ఈ. శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.



# బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి చేయండి







## -స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి
## -కిశోర బాలికల ఆరోగ్యాన్ని పరిరక్షించండి
## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. జనవరి 30 . పల్లె వెలుగు ):జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టి క ృషితో నియంత్రించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి సూచించారు. గురువారం నంద్యాల పట్టణం ఎన్జీఓస్ కాలనీలోని కోఆపరేటివ్ ఫంక్షన్ హాల్ లో బాల్యవివాహాల నియంత్రణ, కిషోర్ వికాసం, మిషన్ వాత్సల్య తదితర కార్యక్రమాలపై అన్ని శాఖలతో వర్క్ షాప్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, యూనిసెఫ్ బాలల రక్షణ అభివ ృద్ధి అధికారి మురళీక ృష?, ఆర్డీవోలు, అన్ని శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాను బాల్యవివాహాల రహిత జిల్లాగా మార్చేందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖతో పాటు అన్ని శాఖలు సమిష్టిగా సమర్థవంతంగా క ృషి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ అధికంగా ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని జిల్లాలలో వర్క్ షాప్ లు నిర్వహించి బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్వరా?ంధ్ర 2047 లక్ష్యసాధనకు ప్రధాన అడ్డంకిగా ఉన్న బాల్య వివాహాల నియంత్రణ, టీనేజ్ ప్రెగ్నెన్సీని అరికట్టాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాపించబడి 50 సంవత్సరాలు అయినప్పటికీ కొరతగా వున్న మౌలిక సదుపాయాలను సమకూర్చుకుంటూ ప్రతి అంగన్వాడి కేంద్రంలో టాయిలెట్లు, త్రాగునీరు, విద్యుత్ పరికరాలు, తదితర మౌలిక వసతుల కొరకు 52 కోట్లు విడుదల చేసి పూర్తి చేశామన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా బలవర్ధకమైన పౌష్టిక ఆహారాన్ని చంటి పిల్లలకు, గరిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్నామన్నారు. మిషన్ వాత్సల్యలో భాగంగా 8 నుంచి 14 సంవత్సరాలు లోపు పిల్లల వరకు ఎలాంటి ఇబ్బందులు లేవని 15 నుంచి 17 సంవత్సరాలలోని కిశోర బాలికలు చదువు మధ్యలోనే మానేయడం కారణంగా అతి పిన్నవయసులోనే పెళ్లిళ్లు జరిగి ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్న నేపథ్యంలో అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుందని తద్వారా పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. బాల్యవివాహాలలో జరిగే అనార్థాలపై తల్లిదండ్రులకు సంపూర? అవగాహన కల్పించడంతోపాటు చట్ట వ్యతిరేక చర్యల కింద రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారన్న విషయాన్ని విస్త ృతంగా అవగాహన కల్పించాలన్నారు. సామాజిక కార్యక్రమం కింద బాల్యవివాహాల నియంత్రణకు అంకితభావంతో పని చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ బాల్యవివాహాల నియంత్రణకు రెవెన్యూ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్ , స్త్రీ శిశు సంక్షేమం శాఖలు ప్రధాన బాధ్యతగా తీసుకోవాలన్నారు. జిల్లాలోని 1663 అంగన్వాడీ కేంద్రాలలో 33% పిల్లలు వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేకుండా ఉన్నారన్నారు. గత ఆరు నెలల కాలం నుండి ప్రత్యేక శ్రద్ధ పెట్టి బలమైన పోషక ఆహారాన్ని ఇవ్వడం వల్ల కొంతమేర అధిగమించామన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు సమాచారం ఇవ్వడమే కాకుండా గత 15 రోజుల నుండి నిర్వహించే కార్యకలాపాలపై ద ృష్టి సారించి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. గత ఆరు నెలల నుండి మాత ృ శిశు మరణాలు కూడా తగ్గించగలిగామని కలెక్టర్ తెలిపారు. మధ్యలో చదువు మానేసిన అమ్మాయిల తల్లితండ్రులను ప్రోత్సహించి కేజీబీవీ విద్యాలయాల్లో చేర్పించేందుకు విద్యాశాఖ అధికారులు క ృషి చేయాలన్నారు. అనంతరం యూనిసెఫ్ ప్రతినిధి మురళీక ృష? పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాల్యవివాహాల నియంత్రణపై క్షుణ ?ంగా అర్థమయ్యే రీతిలో విశదీకరించారు ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి లీలావతి, ఆర్డీవోలు విశ్వనాథ్, నరసింహులు, నాగజ్యోతి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఈఓ జనార్దన్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ తదితర జిల్లా అధికారులు, అన్ని ప్రాజెక్టుల సిడిపివోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.






## పరిపాలనలో పారదర్శకత అధికారులలో జవాబు దారితనం పెరగాలి

నంద్యాల ప్రతినిధి. జనవరి 30 పల్లె వెలుగు

పరిపాలనలో పారదర్శకత, అధికారులలో జవాబుతనం పెరిగినప్పుడే అవినీతి అంతమవుతుందని అందుకు ప్రశ్నించేతత్వంతో యువత ముందుకు రావాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మంచాల. రామక ృషా?రెడ్డి అన్నారు. స్థానిక శ్రీ సాయి డిగ్రీ కాలేజి నందు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం జరిగింది .ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కే అల్తాఫ్ సభా అధ్యక్షత వహించారు.ముందుగా ఇటీవల మరణించిన ఐక్యవేదిక నాయకులు ఎం.బీ.వి. రమణారెడ్డి, పోట్ల. రామప్ప, నిసార్ అహమ్మద్ లా చిత్రపటాలకు పూలమాలలు వేసి, మౌనం పాతించి నివాళులర్పిస్తూ జోహార్లు అంటూ నినాదాలు చేశారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మంచాల రామక ృషా?రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమళ్ళ. రహీం మాట్లాడుతూ రాజ్యాంగం అనేక హక్కులు ,బాధ్యతలు కల్పించి ప్రజాస్వామ్యాన్ని మనకు అందించింది. కానీ రాజ్యాంగాన్ని ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన ప్రభుత్వాలు తమ పని తాము చేయకుండా పథకాలతో ప్రజలను మభ్యపెడుతూ తద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాసనుపాలు చేస్తున్నారు. రాజ్యాంగం, సమాచార హక్కు చట్టం, గ్రామసభలు నిర్వీర్యం కాకుండా ప్రజలలో విద్యార్థులలో అవగాహన కల్పిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఐక్యవేదిక వారిదిగా నిలిచి చైతన్యం తీసుకు వస్తున్నది. ప్రజాస్వామ్య పరిరక్షణకు లో విద్యార్థులు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం సాంబశివుడు, కే.సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, టివి రెడ్డి, సదాశివ, లక్ష్మీ శ్యామ్, కంబదూర్ షేక్ నబి రసూల్, కే.పి.రాజు, అక్బర్, కే ఎల్ ఎం ప్రసాద్, బాలయ్య, జయరాములు, ఎస్. పరమేశ్వరరావు లతో పాటు వివిధ మండలాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## విద్యుత్ చార్జీలు తగ్గింపు, ట్రూ అప్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల రద్దుకై పోరాటాలకు సిద్ధం కండి

**పరిశ్రమల స్థాపన, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం యువత ఉద్యమించండి.**
**రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర సాధనకై పోరాడండి.**
**విద్య, వైద్యం, ఉపాధి, కూడు, గూడు, గుడ్డ సాధనకై ఉద్యమించండి.**
**సిపిఎం రాష్ట్ర నాయకులు పిలుపు.**



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 30 పల్లె వెలుగు సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రచార జాతకు ఆళ్లగడ్డ లోని నాలుగు రోడ్ల కూడలి నందు సిపిఎం, సిఐటియు, రైతు సంఘం నాయకులు స్వాగతం పలికి , బైక్ ర్యాలీతో సంతమార్కెట్ వద్ద వరకు ర్యాలీగా, జాతను తీసుకువెళ్లి , మార్కెట్ సెంటర్ వద్ద కళాకారులు పాటలు డప్పులతో ప్రచారం నిర్వహించారు. సిపిఎం జిల్లా నాయకులు టి. రామచంద్రుడు, మండల నాయకులు శంకర్,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిశ్రీనివాసులు, ఆళ్లగడ్డ పట్టణ కార్యదర్శి రమేస్, జేఏసీ నాయకులుభాష, షేక్షావలి వెంకటయ్య తో పాటు కార్మికులు జాతకు ఆహ్వానం పలికారు. ఈ సందరరేగా సిపిఎం నాయకులు రామచంద్రుడు రాష్ట్ర నాయకులు నాగరాజు గార్లు మాట్లాడుతూ నవంబర్1,2,3, తేదీన సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు నెల్లూరు లో జరుగుతున్నాయి అని, మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా రైతులు,కూలీలు, కార్మికుల, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజా సమస్యలు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించి రాబోయే మూడు సంవత్సరాలలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రణాళిక బద్ధంగా పోరాటాలు నిర్వహించుటకు ప్లాన్ జరుగుతుందన్నారు. ఇప్పటికే దేశంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలందరిపై భారాలు పడుతున్నాయని, కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు అందడం లేదని, అప్పులు ఎక్కువయ్యిఆత్మహత్య లుచేసుకునే పరిస్థితి ఉందన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలు ట్రూ అఫ్ చార్జీలు , స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలందరిపై భారం పడుతుందన్నారు. విద్యుత్ ఛార్జీలుపెరుగుదలకు వ్యతిరేకంగా ప్రజలందరూ రాజకీయాలకతీతంగా ఉద్యమించాలని వారు కోరారు. ఎన్నికల కంటే ముందు కూటమి ప్రభుత్వం అనేక రకాల హామీలను , పథకాలను అమలు చేస్తానని చెప్పి నది. ఇప్పటివరకు వాటి అమలు కోసం నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రైతాంగానికి ఇస్తామన్న 20వేలు పెట్టుబడి సహాయం ఇవ్వలేదు. ఎఫ్ సి ఐ, మార్కొడే, నా ఫెడ ల ద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పుతున్న ప్రభుత్వాలు ఆచరణలో నంద్యాల జిల్లాలో ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదన్నారు. పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతను ద ృష్టి మరలచడం కోసం కేంద్ర ప్రభుత్వం మతోన్మాద చర్యలు చేపట్టడం, పార్లమెంటులోనే రాజ్యాంగ నిర్మాతను అవమా నకరంగా మాట్లాడడం వంటి ప్రచారం వడగడుతుందన్నారు. కావున రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసే అనేక రకాల పోరాటాలలో నియోజకవర్గ ప్రజలు రాజకీయాలకు కుల మతాలకతీతంగా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పి. నరసింహ, వి. బాల వెంకట్, రమేష్ నాయక్, ప్రజానాట్యమండలి కళాకారులు నాగరాజు, వెంకటయ్య, రిటైర్డ్ యుటిఎఫ్ నాయకులు రామసుబ్బారెడ్డి గారు పాల్గొన్నారు

## నేటికీ ఇంటి స్థలాలు తీసుకొని

**అర్హులైన పేదలందరికీ ఇంటి స్థల పట్టాలు పంపిణీ**



కర్నూలు పల్లె వెలుగు .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా గ్రామాలలో నివసిస్తున్న అర్హులైన పేద ప్రజలకు మూడు సెంట్లు స్థలాలు, పట్టణ ప్రాంతంలో నివసిస్తున్న పేద ప్రజలకు రెండు సెంట్లు స్థలాలు ఇవ్వడం జరుగుతుందని కర్నూల్ రూరల్ మండలం ఎమ్మార్వో టీవీ రమేష్ బాబు వెల్లడించారు. ఈరోజు బి తాంద్రపాడు గ్రామస్తులతో కలిసి టిడిపి నాయకులు పేరుపోగు పెద్ద లక్ష్మన్న ఎమ్మార్వో రమేష్ బాబును కలిసి ఇళ్ల స్థలాలు లేని పేద ప్రజలకు ఇవ్వాలని కోరుతూ శాలువా కప్పి పూలమాలవేసి స్వీట్ ను అందజేశారు. ఈ సందరరేగా టిడిపి సీనియర్ నాయకులు పేరు పోగు పెద్ద లక్ష్మన్న మాట్లాడుతూ నాడు సర్వేనెంబర్ 277 నందు 2013న పొజిషన్ పట్టాలు ఇచ్చారని 13 ఏళ్లు ఏళ్లు అవుతున్న కొలతలు వేయలేదని నంబర్ రాళ్లు పాత లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా బీ,తాంద్రపాడు గ్రామంలో కొత్తగా వెలసిన 14 వార్డులలో 1500 మంది అర్హులుగా ఉన్న పేద ప్రజలకు మూడు సెంటు ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేయాలని పే రు పోగు పెద్ద లక్ష్మన్న కోరారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి నిర్వహించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్






నంద్యాల జిల్లా బ్యూరో :-జనవరి 31 పల్లె వెలుగు జనవరి 30 మహాత్మా గాంధీ వర్ధంతి సందరరేగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాయలసీమ జోన్ సభ్యులు గురువారం నంద్యాల గాంధీ చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. మహాత్మా గాంధీ సూార్తితో ప్రజలు సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ డాక్టర్.యన్.యం.డి. ఫయాజ్ ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు జిఎం గౌస్ ఐ హెచ్ ఆర్ పి సి సభ్యులు ప్రేమ్ రాజ్, సత్యం సింగ్ ,చిరంజీవి, రఫీ సద్దై తదితరులు పాల్గొన్నారు

## సప్తనదీ జలాల్లో ప్రత్యేక పూజలు

**-కృష్ణా నదిలో ప్రమాదపు అంచుల్లో మరబోట్ల విహారం**



కొత్తపల్లి: జనవరి 30 పల్లె వెలుగు మండలంలోని సప్తనది సంగమేశ్వరంవద్ద ఎగువ పుష్కర ఘాట్ వద్ద సప్తనదీ జలాలలో ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం శ్యామలాదేవి నవరాత్రుల్లో మొదటిరోజు మాఘశుద్ధ పాఢ్యమి గురువారం సప్తనదుల సంగమంలో శ్రీ రాజశ్యామలాదేవి విగ్రహానికి విశేష పూజక్రతులు చేశారు. అమ్మవారికి శ్రీ దుర్గాసూక్త, శ్రీ సూక్త విధానంచే అభిషేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ సూర్యనారాయణ స్వామికి అర్ఘ్యములు, విశేష పూజలు చేశారు.



## హుస్సేన్ సావలి ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్




నంద్యాల ప్రతినిధి. జనవరి 30 . పల్లె వెలుగు నంద్యాల స్థానిక అయ్యలూరు మెట్ట దగ్గర జి హుస్సేన్ వలి , జి మగ్బుల్ హుస్సేన్ నూతనంగా ఏర్పాటు చేసిన హుస్సేన్ సావలి ఫిల్లింగ్ స్టేషన్ నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు . అనంతరం ఆత్మీయ విధులు పాల్గొన్నారు . ఈ సందరరేగా ఫిరోజ్ మాట్లాడుతూ వ్యాపారం బాగా జరిగి దిన జనాభివ ృద్ధి చెందాలని 10 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఆ దేవుడు వీళ్ళని ఆశీర్వదించాలన్నారు . ఈ కార్యక్రమంలో త్రిలింగేశ్వర్ రెడ్డి , అయూబ్ , మునియార్ ఖలీల్ , జనసేన సుధాకర్ , రవి మరియు టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలి.

**ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అధికారులతో వీడియో కానారేన్స్ నిర్వహించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. వెట్రిసెల్వి.**



ఏలూరు చీఫ్ బ్యూరో,జనవరి,30 పల్లె వెలుగు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ఆయా ప్రాంతాల్లో ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కానారేన్స్ ద్వారా ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, జిల్లాలలోని డిఆర్ఓలు, ఆర్డివోలు, తదితరులతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లకు సంబంధించి వెయ్యికి పైగా ఓటర్లు ఉంటే వేరే పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాధనలు ఈనెల 31వ తేదీన సమర్పించాలన్నారు. ఈ ప్రతిపాధనలు రాజకీయ పార్టీల సమావేశంలో నిర?యం తీసుకొని సమర్పించాల్సి వుంటుందన్నారు. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ కు సంబంధించిన స్టేషనరి సరఫరా, పోస్టల్ బ్యాలెట్ , మోడల్ కోడ్ గురించి తహశీల్దార్లకు, నోడల్ అధికారులైన యంపిడివోలకు వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున మోడల్ కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఈ ద ృష్ట్యా ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు ప్రాంతాల్లో రాజకీయ పార్టీలు, నేతలకు సంబంధించిన ప్లేక్సీలు, హోర్డింగ్ లు, గోడరాతలను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. ఎటువంటి ప్రభుత్వ అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు జరుపకూడదని, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహణకు అలాగే లౌడ్ స్పీకర్లకు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఓటర్ల క్లైయిమ్స్, అభ్యంతరాలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయాలన్నారు. తహశీల్దార్లు పోలింగ్ స్టేషన్లను సందర్శించి అక్కడున్న మౌలిక సదుపాయాలను పరిశీలించాలన్నారు. ఓటరుగా ఇంకా నమోదు కానివారు నామినేషన్ల ధాఖలు ముందువరకు ధరఖాస్తులు చేసుకోవచ్చని, ఏ ఒక్క ధరఖాస్తు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ ఎన్నికలకు ఏలూరు జిల్లా డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సందేహాలు ఉంటే వారిని సంప్రదించి నివ ృత్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## 2 ఇసుక ట్రాక్టర్లు లపై కేసు నమోదు: ఎస్ఐ హరిప్రసాద్ హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి: ఎస్సై హరిప్రసాద్

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 30 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం జాతీయ రహదారి పెద్ద కందుకూరు గ్రామం మెట్ట వద్ద గురువారం ఆళ్లగడ్డ గ్రామీణ చాగలమర్రి ఇన్చార్జి ఎస్సై హరి ప్రసాద్ వాహన తనిఖీలను నిర్వహించారు. ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ ఆదేశాల మేరకు సీఐ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీలను నిర్వహించి రికార్డులను పరిశీలించారు. హెల్మెట్లు ధరించకుండా వాహనాలు నడుపుతున్న పలువురికి కౌన్సిలింగ్ ఇచ్చి హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని వారికి సూచించారు అలాగే చాగలమర్రి లో 1 ఇసుక ట్రాక్టర్ ఆళ్లగడ్డ రూరల్ పరిధిలో1 ఇసుక ట్రాక్టర్ మొత్తం రెండు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పీ సుంకయ్య**

డోన్ పల్లె వెలుగు జనవరి 30 ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి సుంకయ్య డోన్ మండల కార్యదర్శి బి నారాయణ పట్టణ కార్యదర్శి మోటా రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక డోన్ పట్టణంలో సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈనెల 29 నుంచి 5వ తేదీ వరకు ఇల్లు లేని పేద ప్రజల నుండి దరఖాస్తులు తీసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేద ప్రజలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి కేబినెట్ లో తీర్మానం చేశారని ఆ ప్రకారం కేటాయింపులు చేయాలని వారు కోరారు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి నిర్మాణ సామాగ్రిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఇప్పటి పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి పట్టణాల్లో సెంటు స్థలం కేటాయించి గొప్పలు చెప్పుకుంటున్నారని అప్పుడు విమర్శించిన కూటమి నేతలు ఇప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్యాపిలి మండల కార్యదర్శి పి వెంకటేష్ సిపిఐ డోన్ పట్టణ సహాయ కార్యదర్శి ఎన్.కె రామ మోహన్ ఏఐటీయూసీ కార్యదర్శి జి అబ్బాస్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ప ృద్వికుమార్ అధ్యక్షుడు హరిక ృష? ఏపీ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్ షిరిన్ సిపిఐ నాయకులు బాల మద్దయ్య ఖాదర్ బాషా శ్రీనివాసులు దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్

**షెడ్యూల్ విడుదలైన నాటి నుండే**
**అమలులోకి వచ్చిన మోడల్ కోడ్‌లి**
**జిల్లాలో 69,884 మంది**
**పట్టబుద్రుల ఓటర్లులి**
**ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరంచీఫ్ బ్యూరో జనవరి 30, పల్లె వెలుగు తూర్పు - పశ్చిమ గోదావరి జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఈ నెల 29న షెడ్యూల్ వెలువడినందున ఆ రోజు నుంచే ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ ఎన్నిక కోసం ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల డిఆర్ఓలు సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 3న ఏలూరు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేస్తారని, నామినేషన్ల స్వీరణ ఏలూరు కలెక్టరేట్ నందు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉంటుందని, ఫిబ్రవరి 10వ తేదీ ఆఖరు తేదీయని (ప్రభుత్వ సెలవు దినాలు మినహా), 11న స్క్రూటినీ, 13న ఉపసంహరణకు అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 27న ఎన్నిక ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 4 గంటల వరకు జరుగుతుందని, ఓట్ల లెక్కింపు మార్చి 3న ఉంటుందని, మార్చి 8 లోపల ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసారు. ఎన్నికల నిర్వహణపై గురువారం అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరేన్స్ నిర్వహించి పలు ఆదేశాలను జారీ చేసారు. ఎన్నికల కోడ్ సాధారణ ఎన్నికలకు ఉన్నట్లే ఉంటుందని, పొలిటికల్ ప్రతినిధుల అధికారిక కార్యక్రమాలు ఉండకూడదని, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయకూడదని, పొలిటికల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని తెలిపారు. మోడల్ కోడ్ అమలు బృందాలు, ఎఫ్.ఎస్.టి బృందాలు పని చేస్తాయని తెలిపారు. రూట్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులను నియమించి, వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లను ఆర్.డి.ఓ లు గుర్తించాలని తెలిపారు. తహసిల్దార్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు వెంటనే తమ పరిదిలోనున్న పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, అన్నిరకాల వసతులు ఉన్నవి లేనిది తనిఖీ చేసుకోవాలని తెలిపారు. వాహనాల కోసం, బాలెట్ బాక్స్ ల కోసం ఇండెంట్ పెట్టాలని తెలిపారు. బాలెట్ పేపర్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది కావునా బాలెట్ బాక్స్ లను తనిఖీ చేసి ఆయిలింగ్ చేసి సిద్ధంగా



ఉంచాలని తెలిపారు. జిల్లాలో 93 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, జిల్లాలోని 20 మండలాల్లో మొత్తం 69,884 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, వారిలో 39,780 మంది పురుషులు కాగా, 30,103 మంది మహిళా ఓటర్లు, ఒక ట్రాన్స్ జెండర్ ఉన్నారని తెలిపారు. ఫారం-18లో గ్రాడ్యుయేట్ల పేర్లను చేర్చడానికి దరఖాస్తులను ఫిబ్రవరి 10, 2025 వరకు, అంటే నామినేషన్లు స్వీకరించడానికి చివరి తేదీ వరకు స్వీకరించవచ్చునని తెలిపారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి నివాళులర్పించిన :

## రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు



భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 30 పల్లె వెలుగు జాతిపిత మహాత్మా గాంధీ మార్గం అనుసరణీయమని జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు గురువారం జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందరరేగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతి సమగ్రతను ఐక్యతను నిలబెట్టేందుకు మహాత్మ గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమైందన్నారు. 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనను ఎదిరించి పోరాడిన ఘనత గాంధీజీ ది అన్నారు. గాంధీజీ జీవితం మన అందరికీ ఆదర్శం అన్నారు. భారతదేశ స్వాతంత్రానికి గాంధీజీ చేసిన అహింసాయుత పోరాటం దేశ ప్రజలకే కాదు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు సూర్తిదాయకంగా నిలిచిందన్నారు. గాంధీజీ జీవిత ఆదర్శాలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకం అని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి వి ఆర్ కె ఎస్ ఎస్ గణపతిరావు, జిల్లా కలెక్టరేట్ ఏ ఓ చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ ఏ డి ఎన్.సత్యనారాయణ, సూపరింటెండెంట్ తిరుపతి రాజు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# పశు సంపద ఆవాసాలకు స్థలాలను అన్వేషించండి



**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. జనవరి 30 పల్లె వెలుగు ):జంతువుల ఆశ్రయ నివాసాలకు స్థలాలను అన్వేషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కమిటీ సభ్యులను, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరేన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జంతువుల పట్ల క్రూరత్వానికి నిరోధించు సొసైటీ సభ్యులతో సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. బి. గోవింద నాయక్, ఇతర అధికారిక సభ్యులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పశు సంపద ఆశ్రయ నిమిత్తం సలాలను గుర్తించాలని కమిటీ సభ్యులను, సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల



సంతల వివరాలు అడిగి తెలుసుకుంటూ జిల్లాలో పశు సంపద అక్రమ రవాణాపై నిఘా పెట్టాలన్నారు. పశు సంపద పరిరక్షణపై కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్ని మున్సిపాలిటీలో రోడ్లపై తిరిగే పశువుల నియంత్రణకు మున్సిపల్ కమిషనర్ లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల బనగానపల్లె పట్టణంలో వీధి పశువులను చేపట్టిన అంశాలను కలెక్టర్ వివరించారు.

# మద్దతు ధరకు కంది కొనుగోళ్లు ప్రారంభం



బేతంచెర్ల జనవరి 30 పల్లె వెలుగు బేతంచెర్ల మండలం హెచ్.కొట్టాల గ్రామం లో కందిని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోళ్లు రైతు సేవ కేంద్రం దగ్గర ప్రారంభించడం జరిగిందని %ఎవ్ష్ర% మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ గురువారం తెలిపారు

ఎపి మార్కుఫెడ్ ఆధ్వర్యం లో కంది కొనుగోళ్లను ప్రారంబించారు , బేతంచర్ల మండలం లో డిసీఎంఎస్ డోన్ వారు కందిని మద్దతు ధరకు కొనుగోళ్లను ప్రారంబించారు . కంది మద్దతు ధర క్వింటాల్ 7వేల 550 రూపాయలకు కొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎపి మార్కుఫెడ్ డిస్ట్రిక్ట్ మానేజర్ హరినాథ్ రెడ్డి , నాఫెడ్ మేనేజర్ శాస్త్రి డిసిఎంఎస్ డోన్ అవినాష్ రెడ్డి మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ వేణు పాల్గొన్నారు. కంది ని మద్దతు ధరకు అమ్మ దలచుకున్న రైతులు, రైతు సేవ కేంద్రం లో రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంటుందని తెలిపారు.



# గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్య వ్యవస్థలు పటిష్టం..





**మాతా శిశు మరణాల నివారణే లక్ష్యం..**
**పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి..**
**గిరిజన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కె.ఆర్.పురం ఐటిడిఏ ను రాష్టంలోనే ఆదర్శంగా నిలపాలి..**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి,30: పల్లె వెలుగు గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్యం ,ఇతర మౌలిక సదుపాయాలను పటిష్టం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో కె.ఆర్.పురం ఐటిడిఏ పరిధిలో విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు.

ఈ సందర్బంగా ఆమెమాట్లాడుతూ రాష్టంలోనే ఆదర్శ ఐటిడిఏగా కె.ఆర్.పురం ఐటిడిఏ ను నిలిపే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో సమీష్టి కృషి చేయాలన్నారు. ఐటిడిఏ పరిధిలో విద్యుత్ సౌకర్యం లేని ఏఒక్క గిరిజన గ్రామం ఉండకూడదన్నారు. గిరిజన ప్రాంతంలో రోడ్డు కనెక్టవిటి, టెలిఫోన్ కనెక్టవిటీ, అంతర్గత రహదారులు, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను వేగవంతంగా అభివృద్ధి పర్చాలన్నారు. సమావేశంలో పీసా గ్రామ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు.

**పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి..**

కేవలం గురుకుల, ఆశ్రమ పాఠశాలలే కాకుండా గిరిజన ప్రాంతంలోని అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలన్నారు. పదోతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే ధృఢ్ధంతో కృషిచేయాలన్నారు. గతం కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధించే లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. తరగతి గదుల్లో పాఠాలు భోదిస్తునే, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.

**మెరుగైన వైద్య సేవలు అందించాలి**

గిరిజన ప్రాంతాల్లో వైద్యంపై మరింత ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మాతా శిశు మరణాలు నిర్మూలనకు కృషిచేయాలన్నారు. గర్భిణీలు, బాలింతల విషయాల్లో దృష్టి పెట్టాలన్నారు. నెలలు నిండిన గర్భిణీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఐరిస్క్ కలిగిన గర్భిణీలకు సురక్షిత ప్రసవాలు జరిగేందుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఇందుకోసం ముందస్తుగా వారిని గుర్తించి సంబంధిత యాప్ లో నమోదు చేయాలన్నారు. శిశువులకు నూరుశాతం అవసరమైన వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో 28 రోజుల నుండి 2 సంవత్సరాల లోపు శిశువుల మరణాలకు సంబంధించి బాలురు, బాలికల విడి విడిగా నివేదికను అందజేయాలన్నారు. ఐటిడిఏ పరిధిలో 104,108 తల్లీ,బిడ్డ సేవలను సమీక్షించారు. అదే విధంగా మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ ఫాక్స్, వంటి వ్యాధుల నిర్మూలనపై చేపట్టిన చర్యలపై సమీక్షించారు. హిమోగ్లోబిన్ పరీక్షల్లో సికిల్ సెల్ ఎనీమియా పాజిటివ్ వారిని గుర్తించేందుకు అవసరమైన పరీక్ష కిట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

**మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టాలి.**

మన గిరిజన ప్రాంతం అంతా మారుమూల ప్రాంతం కాదని ఇక్కడ అభివృద్ధి చేయడానికి ఎంతో పరిధి ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గిరిజన ప్రాంతంలో



అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రానున్న నూరు రోజుల్లో చేపట్టే కార్యక్రమాలపై కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు.

ఆదిశగాప్రగతిచూపించాలన్నారు. అంగన్వాడీ భవనాల నిర్మాణం, పలు రహదారుల ఏర్పాట్లు, మల్టీపర్పస్ సెంటర్లు నిర్మాణం, తదితర మౌలిక సదుపాయాలతో

పాటు ఇళ్లకు సంబంధించిన ప్రగతిని చూపించి త్వరితగతిన నిర్మాణాలు జరిగేలా చూడాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో విటిజిఎస్ ద్వారా అడ్డాకుల తయారీ, వేరుశెనగ, జీడిపప్పు, చాక్ లెట్ తయారీ తదితర అంశాలపై శ్రద్ధ చూపించాలన్నారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ఏపివో పి.వి.ఎస్. నాయుడు, ట్రైబుల్ వెల్ఫేర్ ఇఇ లత, ట్రైబుల్ వెల్ఫేర్ ఎస్డిసి ఐ. కిషోర్, పంచాయితీరాజ్ ఇఇ కె. శ్రీను, ఇన్ చార్జి డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సురేష్, ఐసిడిఎస్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. .


# నా ఉద్యోగాని తీసేసేందుకు కుట్ర...

ఆలూరు. జనవరి 30 . పల్లె వెలుగు

ఆలూరు కేజిబివి టైప్ ఫోర్ - బాలికల హాస్టల్ (ఏపి మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ )నందు చౌకీదర్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న నన్ను అడిగిన డబ్బు ఇవ్వనందుకు పోస్ట్ నుండి నా ఉద్యోగాని తీసేసేందుకు ప్రిన్సిపల్ రాఘవ రావు, వార్డెన్ సుధారాణి కుట్ర పన్నుతున్నారని బాధితురాలు ఆలూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. గురువారం ఆమే విలేకరులతో మాట్లాడుతూ ఆర్సి. నెం. 1480/ఏ3/కెజిబివి 2024 న రిక్రూటిమెంట్ జరిగిందని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ నందు చౌకిదర్ గా 18.11.2024న కర్నూలు డిఈఓ ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. 23.11.2024 న పోస్ట్ లో చేరి 23.12.2024వరకు పని చేయాగ ప్రిన్సిపల్, వార్డెన్ కలసి హాస్టల్ తో పాటు తమ ఇళ్లలో పనిచేయాలని తెలిపారు. హాస్టల్లో మాత్రమే పనిచేస్తానని తెలిపానన్నారు. 23న నన్ను ప్రిన్సిపల్, వార్డెన్ పిలిపించి నీకు జీతం కొరకు బిల్లు పెట్టాలి సంతకం చేయమని తెల్ల పేపర్ పై సంతకం చేయించుకొని నాకు తెలియకుండా డిఈఓ కు రాజీనామా చేసినట్లు పంపించారన్నారు. నాకు తెలిసిన వెంటనే అడగగా నీ జీతంలో సగం మాకు ఇవ్వాలని లేకపోతే 3లక్షలు ప్రిన్సిపల్ కు రెండు లక్షలు వార్డెన్ కు ఇవ్వాలని కోరారు. నేను నా భర్త ప్రిన్సిపల్ కాళ్లు పట్టుకొని అడగగా సరే చూదాము అని చెప్పి చివరికి నిన్ను తొలగించారని చెప్పడం జరిగిందన్నారు. నన్ను నమ్మించి తెల్ల పేపర్ పై సంతకం చేయించుకొని, డబ్బులు డిమాండ్ చేసి నా ఉద్యోగాని తొలగించేందుకు కుట్ర చేసిన ప్రిన్సిపల్ రాఘవరావు, వార్డెన్ సుధారాణి పై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలనీ ఆలూరు పోలీసులను కోరినట్లు తెలిపింది.



# సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత సూపరింటెండెంట్ డి. వెంకటేశ్వర్లు మృతి.



కడప చీఫ్ బ్యూరో, జనవరి 30: పల్లె వెలుగు సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగి డి.వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందారు.

విషయం తెలుసుకున్న కడప సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎస్. మహబూబ్ బాషా, సహాయ సంచాలకులు పి. వేణుగోపాల్ రెడ్డి, ఏ ఈ ఐ ఈ శ్రీనివాసరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారులు డి. మస్తాన్ సాహెబ్, కె. సునీల్ సాగర్, సూపరింటెండెంట్ సరస్వతీ భాయి, పి ఆర్ ఓ రవి కుమార్, సీనియర్ అసిస్టెంట్ జయ శాంత షరీఫా, ఇతర సిబ్బంది గురువారం కడప లోని వారి ఇంటివద్ద వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ఓదార్పునిచ్చి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కాగా సమాచార పౌర సంబంధాల శాఖ, కడప ప్రాంతీయ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన వెంకటేశ్వర్లు.. సమాచార పౌర సంబంధాల శాఖలో టైపిస్టు నుండి వివిధ హోదాల్లో పనిచేస్తూ అధికారుల వద్ద మన్ననలు పొందారు...

# మహానంది క్షేత్రంకు వచ్చే సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తాం





**మహానంది క్షేత్రం అభివృద్ధికి రూ.300 కోట్లతో మాస్టర్ ప్లాన్ అమలుకు శ్రీకారం**

**రైతులకు పుష్కలంగా సాగునీరు అందిస్తాం**

**నియోజకవర్గంలో 20 కోట్లతో సీసీ రహదారుల నిర్మాణం**

**7 కోట్ల 48 లక్షలతో 3 కిలోమీటర్ల రహదారి నిర్మాణంకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

**మహానంది జనవరి 30పల్లె వెలుగు** మహానంది క్షేత్రంకు వచ్చే సామాన్య భక్తులకు వసతి సౌకర్యాలు,మెరుగైన సేవలు అందిస్తామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఈయనకు దేవస్థానం ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి,దేవస్థానం అధికారులు,పండితులు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఎమ్మెల్యే మహానందీశ్వర స్వామివారికి అభిషేకం,శ్రీ కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం ఈవో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం మహానంది గ్రామపంచాయతీ పరిధిలోని పార్వతీపురం కాలనీలోని టోల్గేట్ నుంచి మహానంది ఎంసీ ఫారం గ్రామం వరకు 7 కోట్ల 48 లక్షలతో చేపట్టే రహదారి,పాలేరు వాగుపై వంతెన నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు.మహానందీశ్వర నగర్ లోని తహసిల్దార్ కార్యాలయం నుంచి రైతు సేవా కేంద్రం వరకు పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులు 13 లక్షలతో వేసిన సీసీ రహదారిని,బొల్లవరం గ్రామంలో 16 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు,రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన షాదిఖాన ప్రారంభించారు.అనంతరం మహానంది దేవస్థానం ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు.మహానంది క్షేత్రాన్ని రాబోవు 50 సంవత్సరాల అభివ ృద్ధికి అనుగుణంగా సుమారు 300 కోట్లతో మాస్టర్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు.దీన్ని కమిషనర్ అనుమతులు పొందాక ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టి భక్తులు యాత్రికులతో విశేష ఆదరణ పొందేందుకు క ృషి చేస్తానన్నారు.మహానందిలో రింగురోడ్డును ఏర్పాటు చేస్తామన్నారు.సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామ న్నారు.శ్రీశైలం నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు.రూ.75 లక్షలతో స్టెయిన్ లెస్ క్యూలైన్లు నిర్మాణం,భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు వసతి సముదాయాలు,పురుషులకు కోనేరు మరమ్మతులకు రూ.40 లక్షలు,మహానంది చుట్టూ రింగ్ రోడ్డు నిర్మిస్తామన్నారు.శ్రీశైలం,మహానంది ఎకో టూరిజం డెవలప్మెంట్ కు మంత్రులతో చర్చించి క ృషి చేస్తామన్నారు. ఇప్పటికే మహానందీశ్వర స్వామివారి మాస్టర్ ప్లాన్ సీఎం చంద్రబాబు,దేవాయ శాఖ మంత్రి,జిల్లా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్లామన్నారు.మహానంది దేవస్థానం భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.బిల్లాలాపురం గ్రామంలో 11 న్నర ఎకరాలు, నంద్యాల ఎస్బిఐ కాలనీలోని 3 ఎకరాల 75 సెంట్ల స్థలం, కొత్తపల్లిలో 37 ఎకరాలు, నంద్యాలలో 13 ఎకరాల ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు.టీటీడీ నిధులు 4.60 కోట్ల నిధులతో ఒక భవనం పూర్తయిందని మిగతా 50 గదులు నిర్మాణాలను సైతం త్వరగా ప్రారంభిస్తామన్నారు.గత 5 ఏళ్ల వైసిపి పాలనలో మహానంది నుంచి ఫారం వరకు మూడు కిలోమీటర్ల దూరం దారిని వేయలేకపోవడంపై విమర్శించారు.శ్రీశైలం తర్వాత మహానంది క్షేత్రాన్ని సైతం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రసాదం పథకం ద్వారా నిధులు సమీకరించి అభివ ృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.వైసీపీ పాలకుల మాదిరిగా తాము అబద్ధాలు చెప్పమన్నారు.మహానందిలో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తన సొంత నిధులు 2 కోట్లు నుంచి నాలుగు కోట్ల మేర వెక్షించి అభివ ృద్ధి చేస్తామని చెప్పిన ఆయన ఎలాంటి పనులు చేపట్టకుండా ఎక్కడికి వెళ్లాడో తెలియదన్నారు.మేము అభివ ృద్ధి చేసి చూపిస్తామన్నారు.రైతులకు పుష్కలంగా సాగునీరు అందిస్తామన్నారు.మండలంలోని బుక్కాపురం గ్రామం నుంచి ఉమామహేశ్వర మఠం మధ్యలో ఉన్న ప్రభుత్వ భూమిలో మాణిక్యాంబ దేవాలయ నిర్మాణ పనులు సత్వరమే నిలిపి వేయాలని పోలీసులు,రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వైసిపి ప్రభుత్వం పాలనలో మంత్రులు ఎమ్మెల్యేలు లెక్కనైనాన్ని పలు రకాల భూములను ఆక్రమించి సొంతం చేసుకున్నారని ఆరోపించారు.పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకొని రాగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,తహశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌల,మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి,పీ ఆర్ ఏఈ రాజశేఖర్ రెడ్డి,ఏపీఓ మనోహర్,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు,రాష్ట్ర బ్యూటి ఫికేషన్ మాజీ డైరెక్టర్ బి.నాగభూపాల్ రెడ్డి,మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు,టీడీపీ నాయకులు క్రాంతి కుమార్ యాదవ్,నరాల మోలీశ్వర్ రెడ్డి,పాశం రాజా,సుదర్శన్ రెడ్డి,పటాల శ్రీను,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.









# నగరంలో పారిశుధ్ధ్య పనులకు ప్రత్యేక ప్రణాళికలు

## కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 30 పల్లె వెలుగు** నగరంలో పారిశుధ్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలో పారిశుధ్ధ్య పనుల నిర్వహణపై గురువారం మధ్యాహ్నం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాపై పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. వీటిని పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. కొంతమందిని ప్రత్యేక బ ృందాలుగా ఏర్పాటు చేసి గ్యాంగ్ వర్క్ చేయించాలని అన్నారు. నగరంలో విలీనమైన పంచాయతీల్లో ఎక్కువ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు చేపట్టిన ప్రణాళికలు పక్కగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, మేస్త్రి లు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత పాటించి రోడ్డు నిర్మాణం చేయాలి

## -గ్రామ సర్పంచ్ జమిలాభి,



**కొత్తపల్లి: జనవరి 30 పల్లె వెలుగు** నూతనంగా వేస్తున్న పలు కాలనీలలో సిసి రహదారులు నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామ సర్పంచ్ జమీలాభి మండల మాజీ ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా అన్నారు గురువారం మండలంలోని ముసలమడుగు గ్రామంలో మైనార్టీ, బిసి కాలనీలలో జరుగుతున్న సిసి రహదారుల పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పలు కాలనీలలో జరుగుతున్న సిసి రహదారుల పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణాలు చేపట్టాలి అన్నారు. రహదారి నిర్మాణం జరుగుతున్న సమయంలో సంబంధిత కాలనీవాసులు నాణ్యత ఉండే విధంగా దగ్గర ఉండి రోడ్డు నిర్మాణం వేయించుకోవాలి అన్నారు. రహదారి నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ కూడా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి మైనార్టీ కాలనీలో జడ్పీ నిధుల కింద 5 లక్షల నిధులతో ఖాజా హుస్సేన్ ఇంటి నుండి మన్సూర్ ఇంటి వరకు వేయడం జరుగుతుంది బీసీ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 7 లక్షలతో కుమ్మరి కురుమన్న ఇంటి నుండి తిరుపతమ్మ ఇంటి వరకు రహదారి నిర్మాణం వేయడం జరుగుతుంది అన్నారు. ఈ నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు దగ్గర ఉండి నాణ్యత ఉండే విధంగా పనులు చేయించుకుంటామని అన్నారు



# హామీలు ఇచ్చి మాట మార్చిన దగాకోరు చంద్రబాబు..

## మాజీ ఎమ్మెల్యే గంగుల




**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 30 పల్లె వెలుగు** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఎలాంటి అభివ ృద్ధి చేయలేకపోయారని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి విమర్శించారు. గురువారం సాయంత్రం పట్టణంలో వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఆయన వైకాపా సీనియర్ నాయకులు భూమా కిషోర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ నిన్న చంద్రబాబు నాయుడు ఒక మీడియా సమావేశం నిర్వహించడం జరిగిందని అందులో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకొని పోయిందని గత ప్రభుత్వం మీద నిందలు వేస్తూ మాట్లాడడం జరిగిందన్నారు. ఇప్పట్లో సంక్షేమ పథకాలు అమలు చేయలేమని సంపద స ృష్టించిన అనంతరం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి విమర్శించారు. ఆయన కుమారుడు లోకేష్ తమకు ఒక ప్రణాళిక ఉందని ప్రణాళిక ప్రకారం అన్ని నెరవేరుస్తామని ఈరోజు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మారుస్తున్నారని గంగుల పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు పర్సంటేజీలు తీసుకొని ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. అబద్ధాలు, దగాకోరు మాటలతో కాలం గడుపుతున్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి పుట్టాలమ్మ మాజీ చైర్మన్ అంబటి మహేశ్వర్ రెడ్డి కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి వైకాపా నాయకులు గంగుల రామిరెడ్డి పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేకపోయారు

## వైకాపా సీనియర్ నాయకులు భూమా కిషోర్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 30 పల్లె వెలుగు** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేకపోయారని వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆళ్లగడ్డ లోని తమ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిన్న మీడియా సమావేశం పెట్టి రాష్ట్రం అప్పుల ఊబిలో కోరుకొని పోయిందని అందుకే పథకాలను అమలు చేయలేకపోతున్నాం అంటూ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ మినహా ఒక్కటి కూడా నెరవేర్చలేకపోయారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారని కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయారని విమర్శించారు. 18 సంవత్సరాలు దాటిన మహిళలకు నెలకు 1500 పెన్షన్, నిరుద్యోగ భ ృతి ఊసే లేదని భూమా కిషోర్ రెడ్డి విమర్శించారు. ఈ సమావేశంలో పుట్టాలమ్మ క్షేత్ర మాజీ చైర్మన్ అంబటి మహేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు,

# వ ృక్షయజ్ఞంలో సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 30పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని జి. జంబులదిన్నె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం వ ృక్ష యజ్ఞం సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు మొక్కలు నాటారు. ఈ సందరరేగా సమితి వ్యవస్థాపకురాలు లావణ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డను హరితగడ్డగా మార్చేందుకు క ృషి చేస్తున్నట్లు లావణ్య తెలిపారు.



# ఫిబ్రవరి 1 సీఎం అన్నమయ్య జిల్లా పర్యటన



**కడప చీఫ్ బ్యూరో జనవరి 30 పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 1న అన్నమయ్య జిల్లా పర్యటన నిమిత్తం ప్రత్యేక విమానంలో ఎయిర్ పోర్ట్ కు రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ పలు సూచనలు చేశారు. భద్రతా చర్యలపై పోలీసు అధికారులు, సిబ్బంది కి దిశానిర్దేశం చేశారు ఎయిర్ పోర్ట్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశించారుఆదేశించ జిల్లా ఎస్.పి గారి వెంట అదనపు ఎస్పీ (ఎ.ఆర్) బి.రమణయ్య, కడప డి.ఎస్పీ వెంకటేశ్వర్లు, ఎ.ఆర్ డి.ఎస్పీ శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.





# శ్రీశైలంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలం. జనవరి 30 .పల్లె వెలుగు** శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా నూపుర నాట్యలయ, సికింద్రాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద గురువారం సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, లింగాష్టకం, కాలభైరవాష్టకం, జతిస్వరం తదితర గీతాలకు, అష్టకాలకు హర్షిత, గగనసిరి, అద్వైత, మనస్విని, చైతన్యదీప్తి, శ్రీప్రియ, ధరణి, సూర్తీ, శ్రీనిధి,శ్రావణి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.





# శ్రీశైలం మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష





**-మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు**

**-ఉత్సవాల ఏర్పాట్లను సమీక్షించిన కార్యనిర్వహణాధికారి**

**-దర్శన క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని ఆదేశం**

**శ్రీశైలం. జనవరి 30 .పల్లె వెలుగు** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుండి మార్చి 1 వరకు జరుగనున్నాయి. 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణకై చేయబడుతున్న ఆయా ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారివారు ఎం. శ్రీనివాసరావు సమీక్షించారు. దేవస్థాన వైదిక కమిటీ, ఇంజనీరింగ్ అధికారులు, పలువురు శాఖాధిపతులు, పలు విభాగాల పర్యవేక్షకులు సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జిల్లాయంత్రాంగ సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధ వహించాలన్నారు.ముఖ్యంగా క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. ఇప్పటికే రూపొందించబడిన ప్రణాళికలను అనుసరించి బ్రహ్మోత్సవాలలో ఆయా దర్శనం క్యూలైన్లను నిర్వహించాలన్నారు. క్యూలైన్ల నిర్వహణలో పోలీస్ శాఖ వారి పూర్తి సహాయ సహకారాలను పొందాలన్నారు.అన్ని క్యూలైన్లు కూడా దృఢంగా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ క్యూలైన్లలో కూడా అత్యవసర ద్వారాల (ఎమర్జెన్సీ ఎగ్జిట్ గేట్ల) ఏర్పాట్లు ఉండాలన్నారు.శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు, జ్యోతిర్ముడి సమర్పణకు చేయాల్సిన ఏర్పాట్లన్ని కూడా ప్రణాళికబద్దంగా ఉండాలన్నారు.శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19వ తేదీ ప్రారంభమవుతున్నప్పటికీ, ముందస్తుగానే భక్తులు క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందుకే శివరాత్రి పనులను మరింత వేగవంతంగా చేయాలన్నారు. అదేవిధంగా పనులలో పూర్తి నాణ్యత ఉండాలన్నారు. అన్ని విభాగాల సిబ్బంది అందరు కూడా సమాచార వినిమయలోపం లేకుండా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. ఉత్సవాల యందు ఆయా



కైంకర్యాలలో సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. మహాశివరాత్రి రోజైన ఫిబ్రవరి 26న జరిగే ప్రభోత్సవం, పాగాలంకరణ, బ్రహ్మోత్సవ కల్యాణం, ఆ మరునాడు జరిగే రథోత్సవం, తెప్పోత్సవం తదితర కార్యక్రమాలకు సంబంధించి తగు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు.

## జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల నందు గురు రాజా విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**నంద్యాల ప్రతినిధి. జనవరి 30 .పల్లె వెలుగు** జిల్లాస్థాయిలో నంద్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు నిర్వహించిన వక్తృత్వ పోటీల నందు గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లుగా పాఠశాల డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు .ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ఆర్గనైజేషన్ వారు జిల్లా స్థాయిలో 8,9 ,10 తరగతి బాలికలకు ప్రత్యేకంగా డిగ్నిటీ ఆఫ్ గర్ల్స్ అంశం పైన వక్తృత్వ పోటీలను నిర్వహించడమైనది.ఈ పోటీల నందు ఇంగ్లీష్ విభాగంలో ఎన్ కాత్యాయని ప్రథమ స్థానం,జి హన్సిక రెడ్డి ద్వితీయ స్థానం,,తెలుగు విభాగంలో వి. విహారికా ద్వితీయ స్థానం సాధించారు.వీరికి డాక్టర్ జి. రామకృషా?రెడ్డి , నంద్యాల ఐ.ఎం. ఏ అధ్యక్షులు డాక్టర్. మధుసూదన్ రావు , స్టేట్ ఐ .ఎం .ఏ ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ . జి .రవి కృష? , ప్రముఖ గైనకాలజిస్ట్ లక్ష్మీ సౌజన్య , అరుణ కుమారి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల విజయాలకు చక్కని శిక్షణ అందించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు డి ఎస్ పి ప్రమోద్

**ఆళ్లగడ్డ చీఫ్ బ్యూరో జనవరి 30,.పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాలలో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ డి ఎస్ పి కొలికపూడి ప్రమోద్ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పాత బస్టాండ్ టీ బి రోడ్డు ఆర్టీసీ బస్టాండు తిరిగి నాలుగు రోడ్ల కూడలి వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ లో 30 యాక్ట్ అమలులో ఉందని, ర్యాలీలి, సభలు నిరోదించడమైనదని అన్నారు. ముఖ్యమైన ర్యాలీలకు, సభలకు డి ఎస్ పి కార్యాలయం నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, పాలు పంపులు పొందినా చర్యలు తప్పవు అన్నారు. మీ పరిసర ప్రాంతాలలో కొత్త వ్యక్తులు, రౌడీ మూకలు సంచరిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో పట్టణ సి ఐ చిరంజీవి, రూరల్ సి ఐ మురళీదర్ రెడ్డి, పట్టణ ఎస్ ఐ నగినా, రూరల్ ఎస్ ఐ హరిప్రసాద్, పోలీసు సిబ్బంది, స్పెషల్ ఫోర్స్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



## రేపు ఆళ్లగడ్డకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు రాక

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 30 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని కె.వి.కె ఇండోర్ స్టేడియంను రేపు అనగా శుక్రవారం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు సందర్శించనున్నట్లు ఆళ్లగడ్డ ఇండోర్ స్టేడియం ఇన్చార్జి రమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆహ్వానం మేరకు చైర్మన్ రవి నాయుడు స్టేడియం కు రానున్నట్లు ఆయన తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు అందరూ తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని స్టేడియం ఇన్చార్జి రమణ విజ్ఞప్తి చేశారు.



## కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి... సిపిఎం



**జూపాడు బంగ్లా జనవరి 30పల్లె వెలుగు** మండలంలోని తక్షణమేకందులు కొనుగోలు ఏర్పాటు చేయాలి అని సిపిఎం డిమాండ్. గురువారం మండలంలోని పారుమంచాల గ్రామంలో రైతులుకల్లాలుల్లోఆరబోసిన కందులను సిపిఎం నాయకులు పీపక్కి సాహెబ్, ఎం కర?, టి. గోపాలకృష?,పరిశీలించడం జరిగినది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్న హామీ ప్రకటనలకే పరిమితమైందని అన్నారు .దిగుబడి తక్కువగా రావడంతో ఉన్న ధరలుకు నష్టానికి అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. .ప్రభుత్వ వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.రైతులు ఖల్లాలుల్లో ఆరబోసిన కంది పంటను దళారులు అతి తక్కువ ధరకు కొనుగోలుచేస్తు రైతులను దగా చేస్తున్నారని వారు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వాములు,జాకీర్,లింగన్న, భాష,రైతులుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వం కలిసిన ఎంఈఓ వీర రాఘవయ్య



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 30 పల్లె వెలుగు** వైపిపిఎం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రుద్రవరం ఎంఈఓ వీర రాఘవయ్య గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను పట్టణంలోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు నూతనంగా రుద్రరం మండల ఇన్చార్జి ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన సందరరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను కలిశారు సందరరేగా ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ హై స్కూల్ కు సంబంధించిన పలు విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు స్కూల్ కు సంబంధించిన అన్ని సమస్యలను త్వరలోనే తీరుస్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ సందరరేగా రుద్రవరం ఎంఈఓ గా ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించిన వీర రాఘవయ్యను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అభినందించారు. స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రజా సంచలనం క్యాలెండర్ ను ఆవిష్కరించిన టిడిపి మహిళా నాయకురాలు ..

### ప్రజలకు నూతన సంవత్సర మరియు ముందస్తు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన టిడిపిమహిళానాయకురాలు డాక్టర్.డి. వనజ ..

**జూపాడుబంగ్లా జనవరి 30 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని టిడిపి మహిళా నాయకురాలు డాక్టర్.డి. వనజ గురువారం డాక్టర్ వెంకట రమణ మరియు డాక్టర్ కుమార్ ల ఆధ్వర్యంలో ప్రజా సంచలనం దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండరను టిడిపి మహిళా నాయకురాలు డాక్టర్.డి. వనజ ఆవిష్కరించి జూపాడుబంగ్లా ప్రజలకు మరియు ప్రజా సంచలనం దినపత్రిక యాజమాన్యానికి, ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు అలాగే ముందస్తూ మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రజా సంచలనం దినపత్రిక రానున్న రోజుల్లో ఇంకా మంచి స్థానానికి ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి, కష్టాల గురించి వెలుగులోకి తీసుకొని రావాలని బయట ప్రపంచానికి తెలియజేయాలని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ కుమార్ , టిడిపి నాయకురాలు రూబియా, వేల్పుల ప్రసాద్, రంగమ్మ, మెహెరున్ బీ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సీడ్. నపత్తి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం

## 7లక్షలు ఆస్థి నష్టం

దొర్నిపాడు జనవరి 30 పల్లె వెలుగు నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం దొర్నిపాడు గ్రామానికి చెందిన కళావంతుల బాబు కు చెందిన 15క్వింటలసీడ్ విత్తన పత్తి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బుధవారం రాత్రి దగ్ధం ఆయన సంఘటన దొర్నిపాడు గ్రామంలో చోటుచేసుకుందివివరాలలోకి వెళితే కళావంతులబాబు స్వగ్రామంస్వ దేవనకొండ మండలం కప్పట్రాల గ్రామం . అప్పటి ఫ్యాక్షన్ గొడవల్లో వీరి కుటుంబానికి వెంకటప్ప నాయుడు కుటుంబానికివిరోధం ఫ్యాక్షన్ గొడవలు ఉండేవి.ఫ్యాక్షన్ గొడవలు వద్దు అనుకోని స్వంత గ్రామం ,ఆస్తులు వదులుకొని ప్రశాంత జీవనం కొనసాగించడానికి బాబు కుటుంబం కట్టు బట్టలతో దొర్నిపాడు గ్రామానికి 1999సం వలస వచ్చి ఇక్కడ జీవనం సాగిస్తున్నారు. బాబు వ్యవసాయ కూలి పనులు చేసుకుంటు తన కుటుంబాన్ని పోసించు కునే వాడు. గత 6సం నుండి భూ యజమానులనుండి 4ఎకరాలుభూమిని కౌలు కు తీసుకోని విత్తనపత్తి సాగుచేసుకొనే వాడు ఆ క్రమం లో 2024సం కాకునూరు రామచంద్ర రెడ్డి అనే భూ స్వామి నుండి 3ఎకరాల పొలం 1,20,000రూపాయలకు కౌలుకు తీసుకోని సీడ్ విత్తనపత్తి సాగు చేసాడు. %×%దాదాపు 9లక్షల రూపాయలు పెట్టు బడి ఆ పొలం పై పెట్టాడు. పంట చేతికి వచ్చిందని ఆనందం తో జనవరి 20తేదీన ఆ 3ఎకరాల నుండి పత్తి తీసి తన ఇంటి కి దగ్గరలో ఉన్నా నాగినేని లక్ష్మి దేవి ఇంటి పై 15క్వింటల సీడ్ విత్తనపత్తి ని అర బెట్టి మండే కట్టాడు. 29బుధవారం సుమారు సాయంత్రం 6గంటల సమయం లో విద్యుత్ సార్ట్ సర్క్యూట్ అయిమంటలు చెలరేగి అగ్నికి పత్తి దగ్ధం అయింది, చుట్టు పక్కల వాల్లు మంటలను అర్పే ప్రయత్నం చేశారు, అగ్ని మపాక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. సెంటు పొలం కూడా లేక కూలి పనులు చేసుకుంటూ కౌలు కు భూములు తీసుకోని జీవనం సాగిస్తున్న కళావంతులబాబు కుటుంబం ఒక్కసారిగా 7లక్షలరూపాయలఆస్థి నష్టం జరగడం తో చేసిన అప్పులు ఎలా తీర్చాలి ఆని తీవ్ర మనో వేదనకు ఆ కౌలు రైతుకుటుంబం గురిఅవుతుంది. పుట్టిన గ్రామాన్ని ఫ్యాక్షన్ గొడవలు ఆస్తులు వదలి ప్రశాంతజీవనం సాగించడానికి వలస వచ్చి జీవిస్తే ఇలా జరగడం భాధ కరం ఆని ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఆ కుటుంబానికి ప్రభుత్వ సాయం అందేలా ప్రయత్నం చేస్తామని టీడీపీ నాయకులు పగడాల శ్రీనివాసులు, భూపన పాటి శేఖర్ లు అన్నారు. పత్తి కాలిపోయిన విషయం సంబంధిత వ్యవసాయ అధికారులకు రెవెన్యూ అధికారులకు పోలీసు వారికి తెలియజేసినట్లు వారు తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యమ్ యల్ ఏ భూమా అఖిల ప్రియ దృష్టికి ఈ సమస్య ను తీసుకోని వెళ్లి కౌలు రైతు కౌలు రైతుబాబు కు ప్రభుత్వం నుండి సహాయం అందేలా క ృషి చేస్తాం అన్నారు

# స్పర్శ - లేప్రసి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి వైద్యాధికారి బాబు.



రుద్రవరం ప్రతినిధి జనవరి 30 పల్లె వెలుగు మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం నాడు స్పర్శ - లేప్రసి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందరరేగా వైద్యాధికారి డి.బాబు మాట్లాడుతూ స్పర్శ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు వ్యాధి లక్షణాలను క్రింది విధంగా గుర్తించాలని తెలిపారు. చర్మంపై స్పర్శ లేని రాగి రంగులో మచ్చలు ఏర్పడుట, చర్మం పొడిగా ఉండుట, కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, ముక్కు దిబ్బడ, ముక్కులో నుండి రక్తం కారడం, అరచేతులు మరియు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం తిమ్మిర్లు రావడం, చేతులు మరియు కాళ్లలో జబ్బులు రావడం, తెలియకుండానే చేతుల్లో నుండి వస్తువులు పడిపోవడం, కాళ్లు మరియు చేతి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని లేదా మీ దగ్గర్లోని ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు లేదా ఆరోగ్య సిబ్బందిని వెంటనే కలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ూఎజ% సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ ను అమలు చేయలేక చంద్రబాబు నాయుడు చేస్తున్న నటన కు ఆస్కార్ అవార్డు ఇవ్వాలిసిందే





## ఎస్ వి మోహన్ రెడ్డి వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు

కర్నూలు పల్లె వెలుగు . గురువారం మాజీ ఎమ్మెల్యే మరియు కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి స్థానిక ఎస్ వి కాంప్లెక్స్ లో వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అని ప్రజలను భ్రమల్లోకి తీసుకెళ్లి ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని పథకాల అమలు చేయలేమని చెబుతూ ఒక బ్రహ్మాండమైన నటుడిని మించి నటన చేస్తున్నాడని ఈ నటనకు తప్పనిసరిగా ఆస్కార్ అవార్డు ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. రైతులకు నిరుద్యోగులకు చదువుకునే పిల్లలకు అందరికీ సాధ్యం కానీ అమలుకు నోచుకుని వాగ్దానాలు చేసి నేడు రాష్ట్ర ఆర్థిక స్థితి సరిగ్గా లేదని నాటకాలు ఆడుతున్నారని దీన్ని విజ్ఞులైన ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే చంద్రబాబు నాయుడు కి ప్రజాగ్రహం అంటే ఏమిటో తెలుస్తుంది అని తెలిపారు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరి 12 లక్షల కోట్ల అప్పు ఉందని కేంద్రానికి తెలిపారని, అదేవిధంగా పవన్ కళ్యాణ్ గారు ఆంధ్రప్రదేశ్ త్వరలోనే శ్రీలంకలా మారుతుందని తప్పుడు ప్రకటన చేసి తన చేతకానితనాన్ని నిరూపించుకున్నారని మండి పడ్డారు జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ దాదాపు 15 వేల కోట్ల మూలధన వ్యయం చేసారు అని కూటమి ప్రభుత్వం ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని కూడా అమలు చేయకుండా కేవలం 13 వేల కోట్లు మూలధన న వ్యయం చేశారని తీవ్రంగా తప్పు పట్టారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి (హోం టీమ్) కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. జనవరి 30 . పల్లె వెలుగు :నంద్యాల స్థానిక అయ్యలూరు మెట్ట దగ్గర ఉన్న సాయి శివరామ దేవస్థాన 24 వ వార్షికోత్సవ సందరరేగా నిర్వహించిన రాష్ట్రస్థాయి (హోం టీమ్) కబడ్డీ పోటీలను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జీవితంలో క్రీడలు చాలా ముఖ్యమైనవని క్రీడల వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని అలాగే మన ఆరోగ్యాన్ని కూడా బాగా పెట్టుకోవాలి అంటే క్రీడలు తప్పకుండా ఆడాలని తెలియజేశారు ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 20,016 , రెండవ బహుమతిగా 15,016 , మూడో బహుమతిగా 10,016 , నాలుగో బహుమతిగా 6016 , ఐదవ బహుమతిగా 4016 , ఆరో బహుమతిగా 3016 ఇస్తారని తెలిపారు ... ఈ కార్యక్రమంలో త్రిలింగేశ్వర్ రెడ్డి , అయూబ్ , ఓబులేసు , చల్లా క ృష? కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాల అభివ ృద్ధికి చేయూతనిస్తాం.ఎస్సై తిరుపాలు

## ఎస్సై ని సన్మానించిన జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు

నందికొట్కూర్ జనవరి 30 పల్లె వెలుగు .పాఠశాలకు మౌలిక సదుపాయాలతో పాటు, పాఠశాల అభివ ృద్ధికి చేయూతనిస్తామని బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై తిరుపాలు తెలిపారు . గురువారం మండల పరిధిలోని వడ్డెమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బ ృందంతో సమావేశమై పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలపై చర్చించారు. ఈ సందరరేగా ఎస్సై తిరుపాలు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు , క్రీడలలో రాణించాలని క్రీడాకారులకు కావలసిన సహాయ సహకారాలను తనవంతుగా అందజేస్తానని, చదువుతోపాటు ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగిన విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని ఆయన తెలిపారు .అనంతరము పాఠశాల గణిత ఉపాధ్యాయుడు డి. ఈశ్వరయ్య మాట్లాడుతూ తమ పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధను వహించి పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాల అభివ ృద్ధికై క ృషి చేస్తున్నందుకు ఆయనకు అభినందనలు తెలియజేశారు. అలాగే పాఠశాలలోని పూర్వపు విద్యార్థులను సమీక ృతం చేసి పాఠశాల అభివ ృద్ధికి తోడ్పడుతున్న నందికొట్కూరు మండల విద్యాశాఖ అధికారి సుభాను కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందరరేగా పాఠశాల ప్రధానోపా ధ్యాయు రాలు జుబేదా మాట్లాడుతూ ఎస్ఐ తిరుపాలు మరియు ఎం.ఈ.ఓ. సుభాన్ కి ధన్యవా దాలు తెలిపారు. అనంతరము ఉపాధ్యాయ బ ృందము ఎస్సై తిరుపాలు ను ద ృశ్యాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్లి హుస్సేన్, ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వరి దేవి ,ఎస్ .నౌమన్ హుస్సేన్ ,ల్యాబ్ అసిస్టెంట్ రమేష్ మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయడం జరుగుతుందిబీ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

పెనుగొండ చీఫ్ బ్యూరో: జనవరి 30, పల్లె వెలుగు మెరుగైన విద్యా ఫలితాలే లక్ష్యంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టునున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు గురువారం పెనుగొండ శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం విశ్రాంతి మండపం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డిఇఓ, ఆచంట నియోజకవర్గం మండల విద్యాశాఖ అధికారులతో సమావేశమై పోడూరు, పెనుమంట్ర, ఆచంట, పెనుగొండ మండలాల పరిధిలోని పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై పిపిటి ద్వారా సమీక్షించారు. ఈ సందరముగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా క ృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించే దిశగా ఉపాధ్యాయులు క ృషి చేయాలన్నారు. బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి మంచి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అధికారులు క ృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు విద్యాబోధనపై మరింత ఆసక్తి కనపరచాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య దినదినాభివ ృద్ధి చెందేలా విద్య బోధన ఆకట్టుకోవాలన్నారు. ఈ అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకుని ఉపాధ్యాయులను చైతన్య పరచాలన్నారు. విద్యార్థులలో సామాజిక అంతరాలు తొలగించడం, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పాఠశాల ఉండేలా మిళితం చేసే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులలో డ్రాప్ అవుట్స్ పూర్తిగా అరికట్టడానికి ఈ నూతన విధానం ఎంతో ఉపయుక్తమన్నారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థుల డ్రాప్ అవుట్స్ ని గుర్తించి, కళాశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్య పరచాలన్నారు. గతంలో 6 కేటగిరిలగా విభజించి పాఠశాల విద్యావిధానం కొనసాగిందని, ప్రస్తుతం ఐదు కేటగిరీలుగా విభజించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ఉంటుందన్నారు. పునర్వ్యవస్థీకరణ చేసేటప్పుడు విద్యార్థుల ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకోవాలని, వారు వెళ్ళే మార్గంలో జాతీయ రహదారి దాటడం, రైల్వే ట్రాక్ దాటడం, తదితర ప్రమాదకర ఇబ్బందులను ఖచ్చితంగా సమీక్షించుకోవాలన్నారు. పాఠశాలల మిళితం పై ఇప్పటికే తయారుచేసిన నివేదికను పున పరిశీలనచేసి తుది నివేదికను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఇ.నారాయణ, పెనుమంట్ర, ఆచంట, పోడూరు, పెనుగొండ ఎంఈఓలు వై లక్ష్మీనారాయణ, వి.నాగేశ్వరరావు, ఏ.ఉషారాణి, పి.రాజేంద్రప్రసాద్, జి వి ఎస్ విజయకుమార్, జీవి సూర్యనారాయణ, డి.సుధాకర్ రావు, పి రామక ృష?, ఆయా మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.





# జగన్ పాలనలో ఆర్థిక వ్యవస్థ దివాళా.

## దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**నందికొట్కూరు జనవరి 30 పల్లె వెలుగు** గతంలో ఐదేళ్ల పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్టని పాలన జగన్మోహన్ రెడ్డి పాలన అని, నాటి విధ్వంస పాలనానే నేడు రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ దివానా తీసి, ప్రభుత్వ పాలనకు గుదిబండగా మారిందని, ప్రజల పాలిట శాపంగా మారిందని గత జగన్మోహన్ రెడ్డి పాలన తీరుపై ఎమ్మెల్యే గిత్త జయసూర్య విమర్శలు గుప్పించారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలనపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఆర్థిక దివాలా తీయడానికి కారణం నాటి జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన అని ఆరోపించారు. నాటి ఐదేళ్ల పాలన 10 లక్షల కోట్ల అప్పు, ఏడాదికి 70 వేల కోట్ల అసలు, వడ్డీ చెల్లింపుబారం 1,40,000 కోట్ల రూపాయలు వల్ల ఆర్థిక వ్యవస్థ ను దివాలా తీసేలా పాలన చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని దుయ్యాబట్టారు. అయినా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీబర్స్మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలను 22 వేల కోట్ల రూపాయలను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని, అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడిందని, ఏడాదికి 71 వేల కోట్ల అసలు వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వంపై పడిందని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహించి జల్సాలు విలాసాల కోసం ఖర్చుపెట్టి ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆయన మండి పడ్డారు. అందుకే జగన్ కు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ప్రజల నమ్మిన విధంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఘాడిలో పెట్టే,ప్రజా సంక్షేమ పాలన కొనసాగించే సమర్థుడు చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ప్రజలు భావించారన్నారు. అందుకు అనుగుణంగా నేడు చంద్రబాబు పాలన సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అభివృద్దే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వముపై బురద జల్లే కార్యక్రమం జగన్ పార్టీ మానుకొని సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్స్ భాస్కర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, చిన్న రాజు,క్లస్టర్ ఇంచార్జ్ ముర్తు జవాలి, టిడిపి నాయకులు మందడి రవీంద్రారెడ్డి, రజిని కుమార్ రెడ్డి, నిమ్మకాయల మోహన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మీనాక్షి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి,తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్, ప్రేమ్ లాల్ ,చిన్న వంశీ, గుండెపోగు ప్రకాష్, గుండెపో కిరణ్, టిడిపి కార్యకర్తలు ఆడివాప్పు, బ్యాండ్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.




## పాఠశాలలు తనిఖీ చేసిన కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 30 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ లో విద్యార్థుల హాజరు నమోదును కమిషనర్ ఎన్.మౌర్య గురువారం తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల హాజరు నమోదు, కల్పిస్తున్న మౌలిక వసతుల గూర్చి ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు నమోదు పక్కగా ఉండాలని, హాజరు కానీ వారికి హాజరు వేయొద్దని, వారు ఎందుకు రాలేదనే విషయాలు తెలుసుకుని అందరూ బడికి వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎంతమంది యూనిఫారం, బ్యాగులు, పుస్తకాలు ఇచ్చారు, తదితర విషయాలు యు.డి.ఐ.ఎస్.సి. యాప్ లో నమోదు చేయాలని అన్నారు. విద్యా బోధన విధానాన్ని పరిశీలించి, విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. నగరంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యాప్ నందు వివరాలు నమోదు చేస్తున్నామని అన్నారు. కమిషనర్ వెంట విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు ఉన్నారు.



## ఆటోడ్రైవర్ నిజాయితీ- అభినందించిన టూ టౌన్ సీఐ యుగంధర్.



**కడప చీఫ్ బ్యూరో జనవరి 30 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు టౌన్ ఆచారి కాలనీకి చెందిన పోచిమరెడ్డి స్వరూప అనే మహిళ స్థానిక వివేకానంద క్లాత్ మార్కెట్ లోని వినాయక శారీస్ సెంటర్లో పని చేస్తుంది. నిన్నటి దినం సాయంత్రం 7.40 గంటలకు పని ముగించుకొని ఇంటికి వెళ్ళడానికి వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా ఆటో ఎక్కి కాలవకట్ట మల్లెల్లమ్మ గుడి దగ్గర ఆటో దిగినది. ఆటోడ్రైవర్ షేక్ నజీర్ భాష, రాత్రి శ్రీనివాసనగర్ లోని తన ఇంటికి వెళ్ళాక తన ఆటోలో ఒక చిన్న బాక్స్ నందు సుమారు మూడు తులాలకు పైగా ఉన్న బంగారు తాళిబొట్టు చైను గుర్తించి, తన ఆటోలో ఎవరో మార్చి పోయి ఉంటారని ఈ దినం ఉదయం టూ టౌన్ సిఐ యుగంధర్ గారిని సంప్రదించగా సీఐ గారు తన సిబ్బంది సహాయంతో సదరు బంగారు తాళిబొట్టు చైను మర్చిపోయిన మహిళను పోచిమరెడ్డి స్వరూప గా గుర్తించి ఆమెకు బంగారు చైను అప్పగించారు. సుమారు రెండున్నర లక్షల విలువైన బంగారు చైన్ తిరిగి అప్పగించిన ఆటోడ్రైవర్ షేక్ నజీర్ భాష నిజాయితీని టూ టౌన్ సీఐ యుగంధర్ మరియు స్థానికులు అభినందించారు. సీఐ గారు ఆటోడ్రైవర్ ను శాలువా కప్పి సత్కరించారు.

## ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. ఈ మేరకు రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలను సవరించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఆయా ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీల విలువల పెంపు లేదా తగ్గింపునకు అవకాశం ఉంది. ఈ నిర?యంతో ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కొన్ని చోట్ల రద్దీ నెలకొంది. కొన్ని చోట్ల రాత్రి వేళల్లో కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సాధారణంగా పట్టణ ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు 1న, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ విలువలు, స్ట్రక్చర్ విలువలను సవరించాలి. అయితే గత వైసీపీ ప్రభుత్వం విలువలను భారీగా పెంచిందని భావించిన ఏపీ ప్రభుత్వం, వీటిని సవరించాలని నిర?యించింది.

## ఎత్తిపోతల కాలువలో వింతజీవులు ప్రత్యక్షం



**కొత్తపల్లి: జనవరి 30 పల్లె వెలుగు** పంటల అందించే సాగునీరు కోసం ఏర్పాటు చేసిన ఎత్తిపోతల కాలువలో గురువారం వింత జీవులు ప్రత్యక్షమయ్యాయి. మండలంలోని ముసలిమడుగు గ్రామ శివారుల్లో నిర్మించిన సంగమేశ్వరం, శివపురం ఎత్తిపోతల పథకం కాలువలో వింతజీవులు గ్రామస్థులకు తారసపడ్డాయి. 5 వింత జీవులు కాలువలో ఈదుకుంటూ నీళ్లల్లో మునుగుతూ తెలుతూ వెల్తుండడం గమనించి స్తానికులు ఈ సన్నివేశాన్ని సెలోఫోన్లలో బంధించారు. కాగా అవి నీటి కుక్కలని, చేపలకోసం ఎత్తిపోతల పథకం కాలువలో సంచరిస్తూ ఉన్నాయని మరికొందరు చర్చించుకుంటున్నారు.

# విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయం - 3 నెలల్లో సమస్యలన్నీ కొలిక్కి








## కేంద్రమంత్రి కుమారస్వామి విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రతినిధులతో కేంద్రమంత్రి కుమారస్వామి సమావేశం స్టీల్‌ప్లాంట్ ప్రత్యేక ప్యాకేజీ వినియోగంపై చర్చించిన కేంద్రమంత్రి కుమారస్వామి

**విశాఖపట్నం: చీఫ్ బ్యూరో జనవరి 30 పల్లె వెలుగు** ( విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, ప్లాంట్‌ను పునరుద్ధరిస్తామని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రతినిధులతో కేంద్రమంత్రి కుమారస్వామి సమావేశం అయ్యారు. అధికారులు, కార్మిక ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమైన కుమారస్వామి, స్టీల్‌ప్లాంట్ ప్రత్యేక ప్యాకేజీ వినియోగంపై చర్చించారు. అనంతరం ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీలు భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులతో కలిసి కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. జూన్‌లో మూడో ఫర్నేస్‌ను కూడా ప్రారంభిస్తాం: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలోకి తీసుకెళ్లేందుకే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు కేంద్రమంత్రి కుమారస్వామి తెలిపారు. కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించమని, సమస్యలను 3 నెలల్లో కొలిక్కి తెస్తామని హామీ ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, జూన్‌లో మూడో ఫర్నేస్‌ను కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ దుస్థితి గురించి ఏపీ ఎంపీలు వివరించారని అన్నారు. కేంద్రమంత్రి అయ్యాక విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఎన్నో సమీక్షలు చేశానని తెలిపారు. 2030లోపు దేశవ్యాప్తంగా 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ప్రపంచంలో ఉక్కు ఉత్పత్తిలో ప్రస్తుతం రెండోస్థానంలో ఉన్నామన్న కుమారస్వామి, విశాఖ ఉక్కు పరిశ్రమ సాధనకు సుమారు 30 మంది మరణించారని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రారంభంలో ఉత్పత్తి బాగా ఉండేదని పేర్కొన్నారు. 2013-14 వరకు విశాఖ ఉక్కు పరిశ్రమ పనితీరు బాగా ఉందని, 2013లో నవరత్న హోదా సాధించిందని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.35 వేల కోట్ల అప్పు ఉంది: 2014-15లో విశాఖ ఉక్కు పరిశ్రమలో స్టీల్ ఉత్పత్తి పెంచాలని నిర?యించామని, ఉత్పత్తి పెంచాలని నిర?యించిన నాటి నుంచి నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు. 2021లో విశాఖ ఉక్కు పరిశ్రమలో పెట్టుబడుల ఉపసంహరణకు ప్రతిపాదించారని కుమారస్వామి తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, ప్లాంట్‌ను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.35 వేల కోట్ల అప్పు ఉందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు కృషి వల్లే స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు వివరించారు. లాభాల బాటలోకి తీసుకెళ్లాలనే ప్రత్యేక ప్యాకేజీ: దేశంలో స్టీల్ ఉత్పత్తి 300 మిలియన్ టన్నులకు తీసుకెళ్లాలనేది మోదీ లక్ష్యమని ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలోకి తీసుకెళ్లాలనే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, కుమారస్వామి కృషి వల్లే స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కార్మికులకు భరోసా కల్పించాలనే కుమారస్వామి వచ్చినట్లు తెలిపారు.





## జన్మదిన శుభాకాంక్షలతో కూడిన చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు అందజేసిన అభిమానులు.

**నందికొట్కూరు జనవరి 30 పల్లె వెలుగు** గత నాలుగు రోజుల క్రితం నియోజవర్గంలో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గం లో అందుబాటులో లేకపోవడంతో అభిమానులు స్వయంగా కేకులు కట్ చేసి, నిరుపేదలకు, అనాధలకు వృద్ధులకు అన్నదాన విచారణ లాంటి సేవా కార్యక్రమాలతో తన అభిమానాన్ని చాటుకున్నారు. అందులో భాగంగానే గురువారం ఏబీయం పాలెం చెందిన టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, 22వ వార్డు ఇంచార్జ్ రాజకుమార్, తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్, గుండెపోగు కిరణ్, చిన్న వంశీ, ప్రేమ్ లాల్, చిన్న వంశీ, గుండెపోగు ప్రకాశం లు కలిసి అల్లూరు గ్రామంలో జన్మదిన శుభాకాంక్షలు తో కూడిన ఎమ్మెల్యే చిత్రపటాన్ని ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు అందజేస్తూ తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో ఏబీయం పాలెం కు చెందినటిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com